SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. No 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 256

విజయవాడ, మంగళవారం 19 12-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	మామూలు రూ. పై.	విజయంద్వారా రూ. పై.
1 సంవత్సరము	51-00	44-00
6 నెలలు	25 50	22-00
3 నెలలు	12-75	11 00
1 నెల	4-25	3-75

మేనేజర్, ఆంధ్రపత్రిక

అంసంలుగా ప్రశ్యాతిగాంచినవి!
నారసంహాలేహ్యం ఇది సమస్తమునకు కాక బలహీనతహరించి ఇబ్బందులను తక్కువ పెట్టిన ధాతువృద్ధిని కలిగించును. డబ్బా 4-50
అదర్శము గర్భనాయకము, మలబద్ధకమును హరించి కాలవిరేచనము సాధిస్తూ కలిగించును డబ్బా 1-75 రాజాలవణలేహ్యం
గంధకరసాయనం ఉత్తమసత్తమిక తయారు చేయబడినది కనుకనూ అనేకమంది పోతూ పడుచుపాడుయిన్నట్లు తమ సత్ఫలితాలు ఉపన్యాసములు కలవు డబ్బా 3-50
అన్నిటికి పోస్టేజి అదనము - పెద్ద బ్యాచ్ కొనితే కమీషన్ ఇవ్వబడును.
ఏ.కే.ఏ. అండుకో ఆయుర్వేద సమాజం పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

కలకత్తాలో అజయ్‌ముఖర్జీ సహా నలుగురు మాజీ మంత్రుల అరెస్టు

రాజభవన్‌ముందు ప్రదర్శనలు జరిపిన పరిణామం : పలుచోట్ల బాష్పవాయుప్రయోగం, లాఠీఛార్జి

ఐక్యసంఘటన పిలుపుపై బెంగాల్‌లో శాసనోల్లంఘన: వందలాదిప్రదర్శకులనిర్బంధం

కలకత్తా, డిసెంబరు 18

నిషేధపుతుత్తర్వులను ఉల్లంఘించినందుకు, రాజభవన్ ముందు జరిపిన ప్రదర్శనకు ఆధ్వర్యం వహించినందుకు పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, మరి ముగ్గురు మాజీ మంత్రులను నేడిక్కడ అరెస్టు చేశారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నిరంజన్‌సేన్, శ్రీ కాశీకాంత మైత్రా (సీ. పీ. ఐ) శ్రీ పటి భట్టాచార్య (ఆర్. సీ. పీ)లు అరెస్టయిన ఇతర మంత్రులు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రాసేసేన్ కూడా అరెస్టయినవారే. మరిదు చట్టములిండా ప్రదర్శకులను అరెస్టు చేసి లేనుక్కని వెళ్లినట్లు పోలీసులు చెప్పారు.

అరెస్టులకు ముందు పోలీసులు చెక్కు పార్లు బట్టారాయువు ప్రయోగించారు. లాఠీలతో ప్రదర్శకులను తరిమికొట్టడం జరిగింది.

శ్రీ కాశీకాంతి మైత్రా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తనకు కూడా లాఠీ దెబ్బ తగిలిందని చెప్పారు.

ప్రదర్శకులు సాయంత్రం అజయ్ ముఖర్జీని బయటకు లాగి జీపులో తీసుకుని వెళ్లిపోయారు.

అరెస్టయిన వారందరిని జీపులో ప్రెసిడెన్సీ జైలుకు తీసుకొని వెళ్లారు. అక్కడ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేటు శ్రీ పీ. ఎల్. భట్టాచార్య ముందు వీరిని హాజరు పరచారు.

పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటన ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త శాసనోల్లంఘన ఉద్యమం మొదటి రోజున నేడు 144వ సెక్షన్ కింద నిషేధపు తుత్తర్వులను ఉల్లంఘించినందుకు నేటి సాయంత్రానికి కనీసం 133 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

చిన్సురాలో 40 మంది, మొగ్రాలో 40 మంది, సెరాంపోర్‌లో 25 మంది, చంద్రనాగోర్‌లో 20 మంది అరెస్టయినారు. ఈ ప్రాంతాలన్నీ హుగ్లీ జిల్లాలోనివే. 24 పరగణాల జిల్లాలోని బరాసత్‌లో 8 మంది అరెస్టయినట్లు తెలిసింది. చిన్సురాలో అరెస్టయిన వారిలో అతివాద కమ్యూనిస్టుపార్టీ శాసనసభ్యుడు శ్రీ మనోరంజన్ హాజరా కూడా వున్నారు.

కలకత్తాకు 25 కిలోమీటర్ల దూరంలో వున్న 24 పరగణాల జిల్లాలోనిబరాసత్ సబ్‌డివిజన్ పట్టణంలో 500 మంది 144వ సెక్షన్ ఉల్లంఘిస్తూ వూరేగింపు జరిపారు. పోలీసులు ఆడ్డు తగిలగా వారిపై రాళ్లు రువ్వారు. అప్పుడు పోలీసులు లాఠీచార్జీ జరపగా, కొందరుమంది గాయపడ్డారు. ఎనిమిది మందిని అరెస్టు చేయడం జరిగింది.

ముర్షిదాబాద్ జిల్లా ప్రధాన కార్యాలయమైన బర్హంపూర్ పట్టణంలో పోలీసులపై రాళ్లు రువ్విన ఒక గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారని కలకత్తాలోనిపోలీసు కార్యాలయానికి అందిన వార్తవల్ల తెలుస్తున్నది. ఆ గుంపు సబ్‌డివిజనల్ ఆఫీసర్ కార్యాలయంలో ప్రవేశించి రికార్డులు ధ్వంసం చేసిందని, పోలీసులు బోర్యం చేసుకుని 30 మందిని అరెస్టు చేశారని తెలుస్తున్నది. తర్వాత గుంపు కోర్టు ఆవరణకు చేరుకుని పోలీసులపై రాళ్లు రువ్వడం ప్రారంభించగా పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. మరి అరుగురిని అరెస్టు చేశారు.

నేడు కలకత్తాలో పాఠశాలలు, కళాశాలన్నీ మూతపడినవి. చిన్న ఉత్తర్‌పారాలోని ఒక కళాశాలలో పోలీసుల అర్యాచారాలకు నిరసనగా తొమ్మిది విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుపై పురస్కరించుకొని సమ్మె జరిగింది.

ఇది ఇలా వుండగా ఐక్యసంఘటనకు నాయకులు శాసనోల్లంఘన ఉద్యమం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారనీ ముందే వందలకొద్దీ ప్రజలు నిషేధపుతుత్తర్వులు ఉల్లంఘిస్తూ వచ్చి అనేక ప్రాంతంలో గుమిగూడారు.

అసంఖ్యాకులైన వంటిల్లు సిబ్బందులు, బానర్లను చేతధరించి వచ్చినట్లే ప్రాంతంలో పోలీసు బందోబస్తు వున్న వైపు మందుకు చొచ్చుకుని పోజూరు. పశ్చిమబెంగాల్‌కు దిగువ గుంపులు చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగం జరిపారు. మంటల్లో, బ్రందంలో వున్న నూటయాభైమంది స్త్రీలను అరెస్టు చేసి పోలీసు వ్యాన్‌లో ఎక్కించి వెళ్లిన అనంతరం వెంటనే కాంగ్రెస్ (సీ)లో చేరింది. ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. [illegible] అరెస్టు చేశారు.

దానిపై చర్చ జరుగాలని ఆయనకు అనుమతి నివ్వరాదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ అదితాలి అన్నారు.

పశ్చిమబెంగాలులో పర్యటించిన పార్లమెంటు సభ్యులందరూ, అక్కడి పోలీసుల మితిమీరిన హింసాకాండ సాగిస్తున్నట్లు ఏకాభిప్రాయానికి వచ్చారని ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు శ్రీ చిత్తబసు అన్నారు.

అరెస్టయిన వ్యక్తులపట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరే ఘోష్ ఆరోపించారు.

యు. పి. ప్రభుత్వానికి గండం

ప్రభుత్వ బిల్లుకు అసెంబ్లీచే అనుమతి నిరాకరణ

లక్నో, డిసెంబర్ 18

ఉత్తరప్రదేశ్ విధానసభలో రాష్ట్ర శాసనసభ అయోగ్యతల నిరోధం) బిల్లును ప్రతిపాదించడానికి న్యాయ శాఖా మంత్రి శ్రీ శ్యామ లాల్ యాదవ్‌కు సభ నేడు అనుమతిని నిరాకరించింది ప్రభుత్వ తీర్మానానికి వ్యతిరేకంగా 144. అనుకూలంగా 123 ఓట్లు వచ్చాయి.

ఫలితాన్ని ప్రకటించిన వెంటనే కాంగ్రెసు సభ్యులు బల్లలు గుద్దుతూ ముఖ్యమంత్రి చరణ్ సింగ్ రాజీనామా యివ్వాలని కేకలు వేశారు. ప్రభుత్వం తీరుకు సంబంధించిన ఒకవిధానం విషయంలో ప్రభుత్వం ఓడిపోయిందని వారు అన్నారు. అయితే యిందులో విధాన విషయం ఏమీ లేదని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

సభావతి సభను వాయిదా వేశారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 18: టిబెట్‌నుండి భారతదేశానికి వచ్చే శరణార్థులను ప్రభుత్వం అతిజాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు, అనుమతులనుకూడా త్రిప్పి పంపేస్తున్నట్లు లోక సభలో నేడు విదేశాంగ సహాయ మంత్రి శ్రీ టి. ఎల్. భగత్ చెప్పారు.

ఎస్.జి.ఓ.ల ధారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 18 : వేతన సవ్య వేతన సంఘాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర సిబ్బందికి, కేంద్రం అమలు జరుపుతున్న కనుపుపత్రం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ నౌకరీదారు సిబ్బంది రేపు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర సచివాలయం ముందు ధారణ ప్రారంభిస్తారు.

ఈ ధారణలో సుమారు 150 మంది సిబ్బంది పాల్గొంటారు. ఇది ఇలా ఉండగా తెలంగాణా ఉద్యోగుల సంఘం నగర శాఖ ప్రతినిధి ఒకరు ఇక్కడ మాట్లాడుతూ తాము ధారణ లో పాల్గొనబోవడంలేదని చెప్పారు. వేతన నిర్ణాయక సంఘం నివేదిక పరిశీలనకు ఎస్. జి. వో. సంఘం ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించడం, పేకమీషన్‌ను రద్దు చేయాలన్న తమ కోర్కెను ఉప సంహరించుకోనడమె కాగలదనిలయుసలన్నారు.

అయితే రాష్ట్ర సిబ్బందికి కేంద్ర కనుపు భత్యపు రేట్లు వెంటనే అమలు జరపాలని మాత్రం ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

దేశ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు ఆశాజనకం : మొరార్జీ ప్రకటన

ఈ ఏడు ఇబ్బడిముబ్బడిపంటలవల్లఅభివృద్ధి రేటు 12% ఉన్నటు ఉపప్రధాని వివరణ

కలకత్తా, డిసెంబరు 18

ఉప ప్రధాని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ భారత్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును గురించి ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఆర్థిక వ్యవస్థలో కొన్ని సంవత్సరాలపాటు స్థబ్దతను ఎదుర్కొన్న తర్వాతి యిప్పుడిప్పుడే కోలుకొంటున్నామని ఆయన చెప్పారు.

ఆర్థికాభివృద్ధి రేటు ఈ నాడు 12 శాతం వరకూ వున్నదని ఆయన తెలిపారు.

భారతీ వాణిజ్య, పరిశ్రమలు, తత్సంబంధ సైన్స మండలుల వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీ మొరార్జీ ప్రసంగిస్తూ ఈ ఏడాది పంట ఉబ్బడిముబ్బడిగా వుండడంవల్ల మన ఆర్థిక వ్యవస్థ మెరుగు పడుతుందనే ఆశాభావం తనకు కల్గిందన్నారు.

"మన వ్యవసాయ పరిశోధకులు తీవ్ర పురోగతిని సాధించారని, ప్రత్యేకంగా అధిక రాబడినిచ్చే కొత్త రకాలను సృష్టించడంలో వారు మంచి ప్రగతి సాధించారని, ఇది పెద్ద వ్యవసాయ రంగంలో మన విజయమని ఆయన అన్నారు.

దేశంలో శాంతి, భద్రతలను పరిరక్షించవలసిన అవసరతను గురించి శ్రీ దేశాయ్ నొక్కివెబుతూ, శాంతి భద్రతలను పరిరక్షించనిదె, ఆర్థిక పురోగతి అసాధ్యమని చెప్పారు.

పశ్చిమబెంగాల్‌ను గురించి, కలకత్తాను, గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ యువజనులలోనివల్ల మానిన ఉత్సాహాన్ని—అతివాద ప్రేరేపట్టించబడిందైన లేక యితరత్ర పెట్టబడైనా—అణచి వేయాలని ఆయన అన్నారు. కారణం ఏమైనా రాజకీయ విప్లవాలు రచ్చకెక్కించడం సరాబాటు అన్నారు.

దేశం తన విదేశీమారక ద్రవ్యం వనరులను ఇతోధికం చేసుకొనవలసి వున్నందువల్ల ఎగుమతి కృషి తీవ్రంగా జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొత్త ఉత్పత్తులకోసం ఎగుమతిదారులు నిరంతరంగా కృషిచేయాలని విదేశీ భాగాదారుల అభిరుచులకు అనుగుణంగా ఉండే వస్తువులను, నమూనాలను సంపాదించి పంపాలని ఆయన సలహా యిచ్చారు. ఎగుమతుల రంగంలో ఇంజనీరింగ్ పరిశ్రమ సాధించిన పురోగతిపట్ల ఆయన తన సంతృప్తిని వ్యక్తంచేశారు.

ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతిలో హర్షించదగినంతగా పెరుగుదల కన్పిస్తోందని ఇంజనీరింగ్ పరిశ్రమలకు, యంత్రాలతో సహా అనేకమైనవాటికి విలువైన ఎగుమతి కాంట్రాక్టులు ఉన్నాయన్నారు.

సంతృప్తికరమైన పురోగతిని సాధించాలంటే ఎగుమతులను అధికం చేయడానికి తీవ్ర కృషి సలపడం చాలా అవసరం అని ఆయన చెప్పారు.

ఈ విషయంలో సమాఖ్య అధ్యక్షుడు చేసిన సూచనకు శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ కొన్ని పరిస్థితులలో లోటుదారి ప్రత్యేక విధానం పరిమితమైన పద్ధతిలో సహాయపడవచ్చునని కాని దేశం ఇప్పుడిప్పుడే కోలుకొంటున్న సమయంలో జాగ్రత్తగా ఉండడం వివేకవంతం అని తాను భావిస్తున్నానన్నారు.

ఈ అంశాన్ని గురించి శ్రీ దేశాయ్ విపులిస్తూ గత కొంత సంవత్సరాలుగా దేశం ఎదుర్కొన్న ప్రధాన దోరణులనుంచి కోలుకొంటున్న సమయం ఇదని చెప్పారు. వనరుల సమీకరణ దృష్ట్యాను, పెట్టుబడులను పెంపొందించే అవసరం దృష్ట్యాను, సమాఖ్య అధ్యక్షుడు సూచించిన విధంగా పన్నుల వ్యవస్థను పరిశీలించి చేసే సవరణను శీఘ్రగా పరిశీలించవలసి ఉన్నదన్నారు. ఈ విషయంలో వచ్చే నిర్మాణాత్మకమైన సూచనలను ప్రభుత్వం నిస్సందేహంగా తగు రీతిలో పరిశీలించగలదని ఆయన చెప్పారు.

శ్రీ దేశాయ్ నేటి ఉదయమే బొంబాయినుంచి ఇక్కడకు వచ్చారు.

పశ్చిమబెంగాల్ సమసంబంధక శాఖా మంత్రి శ్రీ హరే కృష్ణదాస్, పీ.సీ.సీ. అధ్యక్షుడు డాక్టర్ ప్రతాపచంద్రచంద్ర ప్రభృతులు గంటం సమావేశంలో ఆయనకు స్వాగతమిచ్చారు.

—o:o—

లిమాయేతో దక్షిణాది ప్రతిపక్ష సభ్యుల ఘర్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : లోకసభలో గత శనివారంనాడు శ్రీ శ్రీకంఠన్ నాయర్ (ఆర్. ఎస్. పీ) ప్రవర్తనపై సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే సభ హక్కుల తీర్మానం ప్రతిపాదించినప్పుడు సంయుక్త సోషలిస్టుపార్టీకి రివల్యూషనరీ సోషలిస్టు, కమ్యూనిస్టు, డి. ఎం. కె. పార్టీలకు తీవ్ర వ్యాగివాదం చెలరేగింది.

అధికారభాషా బిల్లుపై చర్చజరుగుతున్న సమయంలో శ్రీ నాయర్ సభనుండి బయటకు వెళ్ళిపోతూ లాబితలువులను విరుగగొట్టినట్లు శ్రీ లిమాయే ఆరోపించారు. తమచర్య వలన శ్రీ నాయర్ సభాహక్కులకు భంగకరంగా ప్రవర్తించినట్లుగూడా శ్రీ లిమాయే పేర్కొన్నారు.

బిల్లుపై వోటింగ్ అనంతరం తమకు సభనుండి బయటకువెళ్లే హక్కు కలదని శ్రీకంఠన్ నాయర్ అన్నారు.

సభ్యులు శాంతంగా వుండాలని సభాపతి విజ్ఞప్తి చేస్తున్న సమయంలో డి. ఎం. కె. సభ్యులు, అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆనందనంబియార్ కొపోద్రేకంలో ప్రసంగిస్తూ శ్రీ నాయర్ దక్షిణాది, హిందీ వ్యతిరేకి కావటంచేత ఆయనపై శ్రీ లిమాయే అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

కోపోద్రేకమైన వాదవివాదాలు ఉత్తరాది దక్షిణాది వాదోపవాదాలుగా మారే అవకాశం వున్నందున, సభాధ్యక్షుడు నొప్పి చెప్పి, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రామ్‌సుభాగ్ సింగ్ సలహాపై యీ సమస్యను రేపటికి వాయిదా వేశారు.

70 లక్షల టన్నుల ధాన్య సేకరణ సాధ్యం

ఆహార మంత్రి జగ్‌జీవన్‌రామ్ విశ్వాసం

న్యూయార్క్, డిసెంబర్ 15 :

70లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సేకరించడం సాధ్యమేనని, ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు రాజ్యసభలో చెప్పారు దేశవ్యాప్తంగా ఆహార రంగంలో 'చిత్త స్థైర్యం' ఏర్పడిందని, భరలు ఈవరకే తిగ్గుముఖం పట్టినవని ఆయన వివరించారు.

సాధ్యమైనంత ఎక్కువగా ధాన్యాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుదలతో ఉండడం, ప్రోత్సాహకరమైన విషయమనీ, కొన్ని రాష్ట్రాలు నిర్ణీత లక్ష్యాలను అధిగమించ గలవని ఆశించబడుతున్నదనీ ఆయన పేర్కొన్నారు.

ఆంతకు ముందు శ్రీ ఎం. వి. భద్రం ప్రశ్నకు సమాధానం చెప్తూ శ్రీ షిండే సమాధానమిస్తూ, 1968 ప్రజాపార్టీలో పి. ఎల్ 480 క్రింద అమెరికా నుంచి 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకునే బట్టిందంపై సంప్రదింపులు పురోగమిస్తున్న విషయం తెలియ చేశారు.

దేశీయంగా సేకరించిన ధాన్యాలతోను, దిగుమతి అయిన వాటితోను 30 లక్షల టన్నుల అవాంతర నిల్వలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా వచ్చే ఏడాది 75 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించడం జరిగినదని శ్రీ షిండే తెలియ చేశారు.

ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు.

ద్రవ్య కొరత కారణంగా సేకరణ కృషి దెబ్బ తినదని శ్రీ భాగవత్ ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు. ఆహార వాణిజ్య సంస్థకు డబ్బు సమకూర్చేందుకు ప్రభుత్వం ఈ వరకే తగు చర్యలు కైకొన్నదని చెప్పారు.

శ్రీ నాహార్ ధాయా ప్రశ్నకు జవాబిస్తూ సాధ్యమైనంత త్వరగా ఆహార స్వయం సమృద్ధిని సాధించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశ్యమనీ, అనుకోని ఆటంకాలు ఎదురైన లక్ష్యం మూడు నలుగేళ్లలో ఆహార స్వయం సమృద్ధి సాధ్యమవుతుందనీ ఆయన తెలియ చేశారు.

'ప్రస్తుతం నిర్వహణ, అసమీతి కారణంగా ఆహార సమస్య ఏర్పడబడకూడదు అని శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రశ్నించగా, దేశంలో ఉన్న బఫర్ కాల సాంఘిక రిజర్వులను పరిచేస్తామని చెప్పడం మనకు చాలా కష్టమైన సమస్యగా అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. అసమీతి నిర్మూలించడానికి పెరుగుతున్న ప్రజలందరూ సమానంగా పంచుకోవడానికి నిర్ణయాలు తప్పు జరిగినట్లు తెలియవస్తే రాష్ట్ర ప్రభుత్వాల సభ్యులు సైతం అయిన సమస్యను పరిష్కరించగలరు.

పశ్చిమ బెంగాల్‌లో భయంకర పాలన

రాజ్యంలో భూదేవేష్‌గుప్తా ప్రస్తుతుల ఆరోపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : పశ్చిమ బెంగాలులో భయానక పరిపాలన సాగుతున్నదని, దేశీయాంగమంత్రి ఈ విషయమై ఒక ప్రకటన చేయాలనీ, నేడు రాజ్యసభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద ఇదివరకే అరెస్టయిన 1000 మందికా, సుమారు 10 వేలమందిని కేంద్ర రిజర్వు పోలీసు బలగాలతో అరెస్టుచేశారని సతవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ వి.వి. గిరి, తామీ విషయం దేశీయాంగమంత్రి దృష్టికి తెచ్చామని తెలియజేశారు.

దేశంలో ఏ ప్రాంతంలో ప్రాథమిక హక్కులకు భంగం కలిగినా, కొన్ని ఆదేశాలిచ్చే అధికారం కేంద్రానికి ఉన్నదని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

శ్రీ గుప్తా, ఈ విషయమును సభాధ్యక్షుని దృష్టికి తేవటం జరిగిందనీ, కానీ [illegible]

[illegible] : ఆంధ్రపత్రిక ప్రతినిధి : 18 : [illegible] ప్రభుత్వం [illegible] నియమిస్తున్నట్లు, శ్రీ శాలారామ్ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర న్యాయమంత్రి చెప్పారు.

శాసనసభ్యులు ఒక పార్టీనుండి మరొకపార్టీలోకి జరిగిన చేరుతుండటం, ఫిరాయింపులన్నవి అన్ని అంశాలను ఈ సంఘం పరిశీలించి సిఫారసులు చేస్తుంది. ఆ సిఫారసులు [illegible] తదనుగుణమైన చర్యలు తీసుకోవడం [illegible] పరిశీలించబడుతుందని శ్రీ గోవింద [illegible] తెలియజేశారు.

[illegible] పార్టీలకు వ్యతిరేకంగా [illegible] చట్టం రూపొందించాలని [illegible] ప్రశ్నకు [illegible] అధికారి ఒక ప్రకటన చేశారా [illegible] శ్రీ గుప్తా [illegible] అన్నారు. శాసనసభ్యుల [illegible] విషయమై [illegible] ఆయన చెప్పారు.

—o:o—

త్రివేంద్రం, డిసెంబర్ 18 : ప్రభుత్వం అమలుపరిస్తున్న భూ విధానం దేశ భద్రతకు విఘాతకరం అని ప్రముఖ కేరళ పత్రికా మాల్ నాడు సంపాదకుడు శ్రీ కె.సి. జేకబ్‌సన్ నేడు పేర్కొన్నారు.

తెలంగాణా ఉన్నత పాఠశాల విద్యార్థుల సమ్మె విరమణ

కేంద్ర కార్యాచరణ సంఘం పకటన : హెచ్చింపు ఫీజులు చెల్లించరాదని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 18 : తెలంగాణా ఉన్నత పాఠశాల విద్యార్థుల కేంద్ర కార్యాచరణ సంఘం బోధన రుసుం హెచ్చింపును నిరసిస్తూ నేటి నుంచి సాగిస్తున్న సమ్మె విరమించాలని నిర్ణయించింది.

సంఘ కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ అల్లం నారాయణతో విలేకరులు మాట్లాడుతూ విద్యార్థులు చర్చించి, తమ చర్యను సరిదిద్దుకోవాలనుకున్నారు. ఎవరూ పట్టుదలకు పోకుండా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. విద్యార్థులు పాత రుసుం చెల్లించి పాఠశాలకు హాజరు అవుతారన్నారు.

విద్యార్థి ప్రతినిధి వర్గం నేడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని సమ్మెసందర్భంలో అరెస్టయిన విద్యార్థులందరి పైనా గల కేసులను తొలగించాలని 25వ తేదీలోగా ఉపసంహరించుకోవాలని కోరారు. అలా జరగకపక్షంలో తాము ప్రత్యక్ష చర్యకు దిగగలమని హెచ్చరించారు.

విదేశ ప్రభుత్వాలతో ఉత్తరప్రత్యుత్తరాలు హిందీలో నడిపటం సాధ్యం కాదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : [illegible] విదేశ ప్రభుత్వాలతో హిందీలో ఉత్తరప్రత్యుత్తరాలు [illegible] సాధ్యపడే పద్ధతులు [illegible] ఇందిరాగాంధీ ప్రకటించారు.

తగినంత సులభంగానూ ఖచ్చితంగానూ, హిందీలో భావం వ్యక్తంచేయగల పిల్లలు లేకపోవటం, విదేశాలలో తగిన హిందీ పరిజ్ఞానం లేకపోవటంతో అనువాదములు పంపటంలో ఉన్న ఇబ్బందీ, ఇందుకు కారణాలని, ప్రధానమంత్రి లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

బెంగాల్ పరిస్థితి : కాంగ్రెస్ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : రేపు ఇక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం జనవరి మొదటివారంలో ఢిల్లీ అఖిలభారత కాంగ్రెసు సంఘాన్ని సమావేశపరిచే విషయమై ఒక నిర్ణయం కైకొనగలదని తెలుస్తున్నది.

రేపు జరిగే కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో పశ్చిమబెంగాల్ పరిస్థితి గురించి కూడా చర్చ జరుగగలదని తెలుస్తున్నది. పశ్చిమబెంగాల్‌లో డా. పి.సి. ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరే విషయం పరిశీలించడానికి వచ్చే వారం పార్లమెంటరీ బోర్డు సమావేశం జరుగుతుందనీనూ తెలుస్తున్నది. రాష్ట్రాలలో ఇతర పార్టీలతో కలసి కాంగ్రెసు మిశ్రమ మంత్రివర్గములో పాల్గొనవచ్చునని పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు ప్రదేశ్ కాంగ్రెసు పేర్కొంటున్నదనీ డా. ఘోష్‌కూడా సుముఖంగా వున్నారు.

మనలోమాట

స్కూటరు అమ్మకం

1965 మోడల్ పంచి కండిషన్‌లో నున్న లాంబ్రెట్టా అమ్మకమునకు ఉన్నది.
G. V. Rao, Jummamasjid St., Vijayawada-1. Phone: 5995.

కావలెను

వెలకు రు. 100 నుండి రు.500 వరకు సంపాదించుకొనగోరు పార్టు టైమ్ వర్కర్లు కావలెను. మా పెరిలిన్ సూటింగ్, షర్టుల శాంపిల్సుకు వ్రాయండి. ఓదినంగానుండెడము.
Pee Per Textile Mills, Purana Bazar, Ludhiana—1.

హోమియోపతి

తపాలా పాటములు, ప్రత్యక్షపాటములుమూలమున 29 సంవత్సరములు అనుభవంగల తిరువారూర్ ఇన్‌స్టిట్యూట్ (వయంగ ప్రఖ్యాతిగాంచిన డా. (కిమినన్ DHS.DEH పారిస్) డిప్లొమా, జర్మనీ, స్విట్జర్‌లాండ్ DDR గారిచే తయారు చేయబడిన పాటములు—చౌలాతక్కువ జీతాలు. వివరాలకు: హోమినాన్ హోమియో ఇన్‌స్టిట్యూట్, 334తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ప్రకటన

ఈ 1967 డిసెంబరు 16 వ తేదీ శని వారం ఆంధ్రపత్రిక 5వ పేజీలో అడ్వొటెటు గారైన దాసు శ్రీరాములుగారు వారి క్లయింటు చెన్నమధుసూధనరావుగారి భార్య ధనలక్ష్మీ గారి పటమున ప్రకటనలోని సంగతులన్నియు అబద్ధ మనియు, యున్నవి. ది. 15—6—1961న సదరు ధనలక్ష్మీ గారు కొనిన బట్లు చెప్పే 269½ చదరపు గజముల వివేశస్థలమును రేటు వగైరా మహా బ్రహ్మాణ్యంగారికి యున్నది. సదరుధనలక్ష్మీ గారి భర్తయైనమధుసూధనరావుగారి కంటె వలపదరుస్థలంధనలక్ష్మీ గారిపేర క్రయదస్తావేజు వ్రాయబడినదిగాని క్రయధనంయావత్తు వగైరా మహాబ్రహ్మాణ్యంగారివల్ల నేవెల్లించబడినది. సదరు క్రయమొత్తంలో కొంత మహాబ్రహ్మాణ్యంగారిదిన్నీ, కొంత వారిభార్య వంట జయలక్ష్మమ్మగారిదిన్నీ, కొంత శ్రీపురం కృష్ణ నేజమ్మగారిదిన్నీ అయియున్నది. సదరు మహాబ్రహ్మాణ్యంగారు పుత్రదాసులో నుండి క్రయధనం యీయవత్తు అనగా 722—8 చదరపు గజములకు అయిన క్రయధనం వారి అల్లుడు అయిన చెన్నా మధుసూధనరావుగారిద్వారా పంపినందున సదరు చెన్నా మధుసూధనరావుగారు మహాబ్రహ్మాణ్యంగారిని మోసంచేసి అక్రమలాభం పొందకలేనపే దురుద్దేశ్యముతో వారికి తెలియకుండా 269½ చదరపు గజముల స్థలమునకు తన భార్య అయిన ధనలక్ష్మీ గారిపేర క్రయదస్తావేజును సంపాదియున్నాడు. ఈ మోసమును తెలుసుకొని మందలించగా సదరు మధుసూధనరావుగారు రాసు చేసినది పొరపాటు అనిన్నీ క్రయదస్తావేజు తనభార్యగారే పొందినక్రయదస్తావేజన్నీ, శేషించిన 453½ చదరపుగజములకు మహాబ్రహ్మాణ్యంగారిపేర వ్రాయించి యిచ్చిన క్రయదస్తావేజన్నూ రెంటిని సదరు మహాబ్రహ్మాణ్యంగారికి యిచ్చియున్నాడు. అంతేగాని దస్తావేజులు పోయిన వన్నమాట నిజంకాదు. కాబట్టి యీ అన్నీ మహాబ్రహ్మాణ్యంగారివిన్నీ వారు కలం చేసినందున వారి వారసులదిన్నీ అయియున్నది గాని ధనలక్ష్మీ గారికి యిట్టి హక్కున్నూ లేదు. యీ అన్నిటి సదరు ధనలక్ష్మీ గారుగాని ఆమె భర్తగారైన చెన్నా మధుసూధనరావుగారుగాని మోవరికైనా మహాబ్రహ్మాణ్యానికి వారికిఅమ్ముటకు గాని వారిపద్ద డబ్బులు కొనుటకుగానీలేదేనే యిందుమూలముగా ప్రకటించడమైనది. మధుసూధనరావుగారు మహాబ్రహ్మాణ్యంగారికి తెలియకుండాచేసిన పత్రల నిమిత్తాలన్నవన్నీ ప్రస్తుతం వ్రాయబడునని కూడా తెలియజేయడమైనది.

(సం) పాటిబండ సుందరరావు
అడ్వొకేట్, విజయవాడ తేది 18—12—67

అణ్వస్త్రదాడినుంచి జపాన్‌కు రక్షణ
అమెరికా హామీ యిచ్చినట్లు ఇసాకుసాతో వెల్లడి

టోక్యో, డిసెంబరు 17: జపాన్ ప్రధాన మంత్రి ఇసాకుసాటో అమెరికా తమ దేశానికి రాగల అణ్వస్త్రాయుధ ప్రమాదంనుంచి రక్షణ ఇస్తానని హామీ ఇచ్చినట్లు నేడు ప్రకటించారు.

ఈ విషయం జపాన్ ప్రధాని దిగువ సభలో ప్రకటించారు.

శ్రీ ఇసాకుసాటో గత నెలలో అమెరికా అధ్యక్షులు శ్రీ జాన్సన్‌తో చర్చలు జరిపిన దరిమిలా ఒక సంయుక్త ప్రకటన వెలువడింది.

ట్రాన్సిస్టర్లు

ఆల్‌వర్డ్ 3 బ్యాండ్ "బెరిటోన్" "67" ట్రాన్సిస్టర్లకు వాయిదాపద్ధతిన ఖరీదువెల్లించేటట్లు ఆర్డరుపొంది, మీవినామకంలో రు.500/—లు సంపాదించండి. వివరాలకు వ్రాయండి. J. L. Sanson & Co., (APM ; P. B. 1288, Delhi—6.

ఏజెంట్లు కావలెను

క్రింది పూర్తిలో ఆంధ్రపత్రిక దినపత్రిక నచ్చి తరువాత్ర పత్రిక పంపిణీ: భారతులను వారి వ్యక్తిగత లాభాలపై విక్రయించుటకు మ్యూస్ వెండర్ కావలెను.

పూరు — పట్టణ
షాద్ నగర్ — హైదరాబాద్ జిల్లా

మేనేజర్ ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు
టెండరు నోటీసు

క్రింద తెలిపిన పనులకు పి. డబ్ల్యు. డి. మరియు సుప్రసిద్ధ పరమలలో రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లనుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. కాంట్రాక్టు పరంక2 పని వివరము: శాంతునగేదాపరిజిల్లా రాజమండ్రియందు డ్రైయరిభవనము యొక్క కాంపౌండునందు రోడ్లు వేయుట.

కంట్రాక్టు మొత్తము: రు. 46000.
ధరావత్తు మొత్తం: రు. 1150.

టెండరుదాక్యుమెంటు ఖరీదు: రు.5—15
టెండరు అందుకొనుటకు ఆఖరు తేది: 10—1—1968.

పనిపూర్తి కావలసిన కాలము: 3 నెలలు.

1. రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు మరియు యిన్‌కంట్రాక్టు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలుచేసిన తరాతనే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును.

2. టెండరు డాక్యుమెంట్లు, ఎగ్జిక్యూటివు యింజనీరు, యింటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, లాలాగూడా పోస్టు, లాలాపేట, సికింద్రాబాద్—17 వారిఆఫీసుమండి, ఆఫీసు పనిచేయు దినములలో, పనివేళలయందు తేది 20—12—67 నుండి తేది 8—1—68 వరకు పొందవచ్చును.

3. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 2—1—68.

4. పైగా నిర్ణయింపబడిన ధరావత్తు పొమ్మును ట్రెజరీలో క్రిందతెలిపిన శాఖాకు జమకట్టి, పొందిన ఒరిజినల్ చలానను టెండరుకు జతపర్చి పంపవలెను.

Major Head: 'T. Deposits and Advance Part II Advances not bearing interest other Deposits on accoun of Departmental and Judicial Deposits. Civil Deposits Revenue Deposits, Earnest Money Diposits of Controctors in favour of the Executive Engineer. Integrated Milk Project, Secunderabad for the work as above."

కె. రామకృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
ఇంటిగ్రేటెడ్ మిల్క్‌ప్రాజెక్టు, సికింద్రాబాద్
ఆంధ్రప్రదేశ్.

విజయవాడ మునిసిపాలిటీ — టెండరు నోటీసు

Rc E2 2293/8 67. — Rc. E2—293 8/67.

ఈ క్రింద తెలుపబడిన పనులకు నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరుకు 28—12—1967న మధ్యాహ్నం 4 గంటలకుగాని, అంతకుముందుగా గానీ చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు జరిగేరోజు సాయంకాలం 3 గం. 30 ని.లకు మునిసిపల్ ఆఫీసులో సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరుచే తెరువబడును. ఏకారణములు తెలుపకయే అన్ని టెండర్లను లేక యే టెండరునైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు కౌన్సిలుకు అధికారము కలదు. టెండరు ఫారములు మున్సిపల్ టౌజరరీలో చెల్లించి 27—12—1967న లేదా సాయంకాలం 3 గం.వరకు పొందవచ్చును. కాంట్రాక్టు డాక్యుమెంట్లు ఆఫీసు పనిదినము రోజులలో మునిసిపల్ ఇంజనీరు ఆఫీసులో చూడవచ్చును.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిట్టు	తరువాత కట్టవలసిన డిపాజిట్టు	టెండరు ఫారం ధర
1.	లారీస్టాండు నుండి పెబుల్ నెట్—గ్రేడు మరియు వాషింగ్ ప్లాట్‌ఫారం వరకు టార్లోని రోడ్డు పేవ్‌మెంటు వేయుట. (RC. E2—2930 /67)	రూ. 24,500/-	రూ. 613/—	రూ. 612/-	రూ. 10/
2.	లారీస్టాండు యొక్క గ్రేడ్—మరియు పారింగ్ ఏరియా రోడ్డు కొరకై రబ్బు, స్టోన్ మెకడమ్ రోడ్డు నిర్మాణములు. (RC E2—2930/67)	24,700/-	618/-	617/-	10/-

(సం.) కె. మాధవరావు,
మునిసిపల్ ఆఫీసు, విజయవాడ
తేది 14—12—67
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసర్.

సమైక్యంగా వుంటే ఆఫ్రో-ఆసియన్ దేశాలకు ప్రపంచంలో పలుకుబడి

ఢిల్లీ సమావేశంలో ప్రధాని ఇందిరాగాంధీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18.

ఆఫ్రో ఆసియన్ దేశాలకు గర్భితమైన బ్రహ్మాండమైన శక్తి వున్నదని, ఈ దేశాలమధ్య సమైక్యాన్ని సాధించవలసిన అవసరం ఎంతో వున్నదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

ఆఫ్రో-ఆసియన్ న్యాయ సహకార సంఘపు 9వ సమావేశానికి శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవం చేస్తూ ఆసియా, ఆఫ్రికాఖండాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు బ్రహ్మాండమైన శక్తివున్నదన్నారు. అయితే ఆ శక్తిని మన సాంత సంక్షేమానికి ప్రపంచ మానవాళి ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించుకోవలసిన అవసరం వుందని ఆమె చెప్పారు.

వీలయినన్ని ఎక్కువ విషయాలలో మనం సమైక్యంగా వున్నట్లయితే మిగిలిన ప్రపంచాన్ని మన మాటను వినేటట్లు చేయగలమని ఆమె అన్నారు.

పెక్కు సమస్యలపై ఆఫ్రో—ఆసియన్ దేశాలమధ్య విభిన్నాభిప్రాయాలు వుంటాయని అయితే వీలయినన్ని ఎక్కువ అంశాలపై సమాధానానికి రావడానికి మనం ఎల్లప్పుడూ ప్రయత్నించాలని, ఆ ప్రాతిపదికపైనే పని చేయాలని ఆమె చెప్పారు.

ప్రస్తుత సమావేశం ప్రయోజనాన్ని గురించి శ్రీమతిగాంధి ప్రస్తావిస్తూ ప్రజల వ్యతిరేకంగా అన్ని శాసనాలను రూపొందించిన నాటావిటణంలో తాను పెరిగానని సంవత్సరాలు గడిచిన కొద్దీ, చట్టబద్ధమైన పాలన లేకుండా ఏ నాగరిక సమాజం వుండబోదన్న విషయాన్ని తాను గుర్తించానని అన్నారు.

విభిన్నాభిప్రాయాలు, విభిన్న ప్రయోజనాలు గల ప్రజలు వున్నచోట, వారి సమస్యలను తలలు బద్దలుకొట్టుకోకుండాను, శాంతిభద్రతల పరిస్థితిని వారు తమ అధీనం చేసుకోకుండాను, పరిష్కరించుకొనడానికి వీలు ఒక మార్గం లంటూ వుండాలని ఆమె చెప్పారు.

బెల్జియం రిసెప్షన్ చెప్పినట్లుగా సమాజం అసలే శాంతి, భద్రతలు లేకుండా మనజాలదని ఆమె అన్నారు.

తమ తండ్రిగారు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ సూచన మేరకు 1956 లో ఈ సంఘం సంఘాన్ని ఏర్పాటు చేశారని, ఆఫ్రో—ఆసియన్ రాజ్యాలు స్వతంత్ర దేశాలుగా అవతరించడం వల్ల, విశ్వవ్యాప్తంగా వర్తించజేసే అంతర్జాతీయ న్యాయ సూత్రాల పరిధి, పరిమాణంపై దాని ప్రభావం వుండబోతున్న ఆశాభావాన్ని నెహ్రూ వ్యక్తం చేశారని ఆమె తెలిపారు.

అంతర్జాతీయ న్యాయ సూత్రాలనేవి అంతర్జాతీయ కుటుంబంలోని సభ్యులందరి న్యాయప్రయోజనాలను రక్షించేవిగా వుండాలని శ్రీ నెహ్రూ ఆశించారని ఆమె చెప్పారు.

ఈ పదేండ్ల కాలంలో అటు రాజకీయ రంగంలోను, ఇటు అంతర్జాతీయ న్యాయశాస్త్ర రంగంలోను పెక్కు గణనీయమైన పరిణామాలు సంభవించాయని, ఆఫ్రికాలోని పోర్చుగీసు భూభాగాలు మినహా మిగతా ప్రాంతాలన్నిటిలో పాత పలన తత్వం దాదాపు నిర్మూలమైనదని శ్రీమతి గాంధి అన్నారు. ఐక్యరాజ్యసమితిలో 123 కొత్త సభ్యదేశాలు వున్నాయిని, అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ న్యాయసంఘం వంటి ప్రపంచ సంస్థలలో సహజంగా ఆఫ్రో—ఆసియన్ దేశాలకు మంచి ప్రాతినిధ్యం వున్నదని ఆమె చెప్పారు.

సాంకేతికంగాను, రోదసి పరిశోధనలోను ప్రపంచం గొప్ప అభివృద్ధిని సాధించినదని, ధనితో పాటుగా ఆర్థికాభివృద్ధికి, సాంఘిక పురోగతిని త్వరగతిని సాధించవలసిన అవసరాన్ని కూడా మరింత ఎక్కువగా గుర్తించడం జరుగుతోందని ఆమె తెలిపారు.

అందుచేత ఈ పరిణామాలన్నింటిమూలంగా వచ్చే వివిధ రకాల సమస్యలకు అంతర్జాతీయ న్యాయశాస్త్రం పరిష్కారాన్ని సాధించవలసి వుంటుందని ఆమె అన్నారు.

క్రోడీకరణ నిర్ణయంలో చాలా కృషి జరిగిందని, నైరుతి ఆఫ్రికాపై ప్రపంచ న్యాయస్థానం తీర్పు ఒప్పందాల సూత్రాలు మొదలైనవి సంఘం అజెండాలో చర్చకు వున్నాయని, ఒప్పందాల ద్వారా సంక్రమించే విధులను కూడా శాసనబద్ధం చేయడం అవసరమని ఆమె చెప్పారు.

నైరుతి ఆఫ్రికా విషయంలో దక్షిణాఫ్రికా సమితి ఆదేశాలను పాటించడానికి నిరాకరించిందని, దక్షిణాఫ్రికాను సమితి అభ్యర్థించి క్రిందకు తీసుకొని రావడానికి తీసుకోగల చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చించగలరని భావిస్తున్నానని ఆమె అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఇండోనేషియా రాయబారి శ్రీ మహమ్మదీరజక్ ప్రతినిధులకు స్వాగతం పలికారు. కెనాడా, ఘనా, భారత, ఇండోనేషియా, ఇరాన్, జపాన్, పాకిస్తాన్, ఆస్ట్రేలియన్లకు ప్రతినిధులు, అంతర్జాతీయ న్యాయ సంఘం ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు., భారత ప్రతినిధి పర్వతనేని బర్టారీ—జనరల్ (శ్రీ కె. దఫ్తారీ నాయకత్వం వహిస్తున్నారు.

ప్రధాని ఇందిరా-గాంధీపై ఆస్కార్ వైల్డ్ ప్రభావం

అంతకు ముందు ప్రధాని ఇందిరాగాంధి తన ప్రసంగంలో శాసనాలు, న్యాయ సూత్రాలు గురించి ప్రస్తావించినప్పుడు చిన్నతనంలో ఈ శాసనాలు అంటే వ్యతిరేకంగావున్న వాతావరణంలో తానుపుట్టి పెరిగా నన్నారు.

అధిక సంఖ్యలో టి. బి. ఆస్పత్రులు అవసరం అయిన అందరికి ప్రవేశం నిమిత్తం ఏర్పాడాలని మంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18: రాష్ట్రములో వివిధ ప్రాంతాల్లో క్షయ సానిటోరియములు, ఆస్పత్రులు ఏర్పాటు చేయుటలో దాతలు ఉదారంగా ముందుకువచ్చి ప్రభుత్వానికి సహకరించాలని నిన్న వైద్య ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

ఇట్టి దాతలు కొందరు పూర్వం ముఖ్యముగా నెల్లూరు జిల్లాలో సహాయం అందచేయుటకు ముందుకు వచ్చారనీ, అయితే ప్రభుత్వం కొన్ని నిబంధనలవలన, ఆ సహాయాన్ని అప్పుడు స్వీకరించ అవకాశం లేక పోయింది. ఇప్పుడు అట్టి ప్రతిబంధకాలన్నీ తొలగించటంలో వదాన్యుల సహాయం స్వీకరించాలానికి విలేర్పడింది, అన్నారు.

టి. బి. సానిటోరియములలో ప్రవేశానికి సిఫార్సు చేయవలసిందని కోరుతూ తమ పద్దకు అనేకమంది క్షయ పీడితులురావటం గురించి మంత్రి ప్రస్తావించి తమ పద్దకు రావద్దని వారిని నిరుత్సాహపరచటం ఎంత కష్టమో తెలుసుకోవచ్చునన్నారు. టి. బి. ఆస్పత్రులు, సానిటోరియంలలో ప్రవేశ సిఫార్సులపై ఆధారపడి జరుగకూడదనీ, దానికి ప్రత్యేక నిబంధనావళి వుండాలి, ఏమో అరుదు సందర్భాలలో తప్ప, ఆ నిబంధనలు గట్టిగా అనుసరించి ప్రవేశం కల్పించాలి గాని సిఫార్సులననుసరించి జరుగకూడదనీ, అందు కోసం క్షయ ఆస్పత్రులు, పడకలు సానిటోరియములు అధిక సంఖ్యలో వుండడం అవసరం అని అన్నారు.

టి. బి. సీళ్ళ అమ్మకాల ఉద్యమం గురించి చెపుతూ రు. 1 లక్ష పెరుకు ఏర్పాటులో తృప్తిపడరాదనీ రు. 5 లక్షలు లక్ష్యంగా పెట్టుకోవాలనీ అన్నారు.

—:o:—

సమాజానికి పొటోగ్రఫీ వలన ప్రయోజనం

వి. బి. రాజు భావం

హైదరాబాద్, డిశంబరు 17: చాయ చిత్రకళ సామాజిక ప్రయోజనాలను కొన్నింటిని సాధించగలదని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడిచ్చట పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్ల సమాఖ్య అయిదవ వార్షికోత్సవానికి శ్రీ రాజు ప్రారంభోత్సవం చేస్తూ సాంస్కృతిక కార్యకలాపాలలో విశేష పాత్రలు పరిగణ పాల్గొనవానికి ఉత్సహించిన పోటం దురదృష్టకరమని అన్నారు. సమాఖ్యకు చేయగలిగినంత సహాయాన్ని ప్రభుత్వం చేయగలదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పేర్కొన్నారు.

అంతకు ముందు సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ బసు తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు.

కుధ్యతరహా పరిశమలు రిజర్వుబ్యాంకి పోత్సాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 16: పారిశ్రామిక రంగంలో పూర్వపు అనుభవం, శిక్షణ ఉండాలనే నిబంధన పెట్టకుండా మధ్యతరహా పరిశ్రమలు స్థాపించదలిచే ప్రయోజకులు పెట్టుబడిదారులకు రిజర్వుబ్యాంకు ప్రత్సాహం యివ్వగలదని తెలియ వచ్చింది.

ఈ విషయం రిజర్వు బ్యాంకు డిప్యూటి గవర్నరు శ్రీ ఎ. బక్షి ఈ నెల 9వ తేదీన యిక్కడ తెలియ జేశారు.

దేశంలో హరుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించేందుకు వాణిజ్య బ్యాంకులకు, రిజర్వు బ్యాంకు కొన్ని ఆచరణ సూత్రాలను రూపొందిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

అఖిలభారత ఉత్పత్తి దారుల సంఘం రాష్ట్రశాఖవారిచ్చిన విందు సందర్భంగా శ్రీ బక్షి ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్, మధ్యతరహా పరిశ్రమలు బాగా అభివృద్ధిలో వున్నదని ఆయన అన్నారు.

ఈ సభకు పరిశ్రమల మంత్రి శ్రీ గురు సిద్ధార్థకూడా హాజరైనారు.

భారత్‌కు తోడ్పడేందుకు రష్యా, అమెరికాల సహకారం

బాల్స్ విజ్ఞప్తి: విద్వేష ప్రసారాలు తగవని "శాంతి, అభ్యుదయం" రేడియోకు లేఖ

న్యూఢిల్లీ, డిశంబరు 18: భారత దేశానికి విద్వేష పూరితమైన అమెరికా వ్యతిరేక ప్రసారాలు చేయడం విరమించుకొని అమెరికా, సోవియట్ యూనియన్ భారతదేశం ప్రజల మధ్య అవగాహన పెంపొందింపజేసే ఉమ్మడి కృషిలో పాల్గొనవలసిందని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ "శాంతి అభ్యుదయం" అన్న సోవియట్ రేడియోకు విజ్ఞప్తి చేశారు.

అమెరికన్ రిపోర్టర్ సరికొత్త సంచికలో "శాంతి, అభ్యుదయం" రేడియో పలకడానికు శ్రీ బౌల్స్ ఒక బహిరంగలేఖ వ్రాస్తూ ఇలాంటి విద్వేషపూరిత ప్రసారాలు, సోవియట్ యూనియన్, భారతదేశాల శ్రేయస్సుకు దోహదం కలిగిస్తున్నవనేమా పునఃపరిశీలించ వలసిందని కోరారు.

సోవియట్ యూనియన్, అమెరికా, భారత దేశానికి భారీఎత్తున ఆర్థిక సహాయం చేస్తున్న పని, రాజకీయ, ఆర్థిక సుస్థిరతను సాధించేందుకు భారత్ జరుపుతున్న కృషిని బలపరచడంలో అని రెండు చేతులు కలపడం వాటి జాతీయ ప్రయోజనాలదృష్ట్యా అవసరమనీ శ్రీ బౌల్స్ తెలియజేశారు.

మాస్కో, పీకింగ్‌లు పరస్పరవిరోధంతో పని చేసినట్లయితే, ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచి, అందరికీ విస్తృతావకాశాలు కల్పించడానికి భారత్ జరుపుతున్న కృషికి తోడ్పడేలా ఉంటుందని కూడా అమెరికా రాయబారి పేర్కొన్నారు.

"అయితే మనం తిరిగి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంలోకి వెళ్లినట్లయితే—మా ప్రసారాలు ఆ దిశనే సూచిస్తున్నాయని నావిశ్వాసం—మన మందరం (రష్యన్లు, అమెరికన్‌లు, భారతీయులు) నష్ట పోతాం. చరిత్రాత్మకమైన అవకాశాన్ని కోల్పోయినవారమవుతాం" అని ఆయన హెచ్చరిక చేశారు.

"ఈ దేశంలో ఏవి మన ఉమ్మడి లక్ష్యాలు కావాలని మేము విశ్వసిస్తున్నామో వాటిని సాధించేందుకు ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం శాయశక్తులా పనిచేయగలదని శ్రీ బౌల్స్ హామీ ఇచ్చారు.

—:o:—

బీహార్ మాజీ మంత్రులపై నేరారోపణ పత్రం

భోలాప్రసాద్‌సింగ్ వివరణ

ధన్‌బాద్, డిసెంబరు 18: కొందరు కాంగ్రెసు మాజీ మంత్రులపై సమగ్రమైన నేరారోపణ పత్రం తయారవుతున్నదనీ, వచ్చే జనవరి 15 లోగా అయ్యారీ దర్యాప్తు సంఘానికి యిది నివేదించి బడుతుందని బీహార్ శాసనిక స్వీకరిపాలనా శాఖామంత్రి శ్రీ భోలాప్రసాద్ సింగ్ నిన్న యిక్కడ విలేకరులతో చెప్పారు.

ఈ మంత్రులలో కొంత మంది కార్యకలాపాలకు కేంద్రంగా ధన్‌బాద్ ప్రముఖంగా పేర్కొనబడుతుందని ఆయన అన్నారు.

పట్నా బెంగాల్‌లో డాక్టర్ ఘోష్ నాయకత్వాన ఏర్పడిన మంత్రివర్గం 'ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధి, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌ల సంగీతానికి నృత్యం చేసే కీలుబొమ్మ ప్రభుత్వమ'ని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం శ్రేయస్సు కోసం ఘోష్ మంత్రివర్గాన్ని వెట్టగొట్ట వలసిందని ఆయన పట్నా బెంగాల్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఋషికేశ్ పెన్సిలిన్ మార్చివాటికి లభ్యం

న్యూఢిల్లీ, డిశంబరు 18: ఋషికేశ్ ఆంటిబయోటిక్సు కర్మాగారంలో తయారు చేస్తున్న పెన్సిలిన్, స్ట్రెప్టోమైసిన్ వచ్చే మార్చి మాసంనాటికి మార్కెట్‌లో లభ్యం అవుతుంది.

జూన్‌నాటికి ఈ కర్మాగారంలో తయారైన డి హైడ్రో స్ట్రెప్టోమైసిన్, క్లోరో టెట్రాసైక్లిన్, టెట్రాసైక్లిన్ హైడ్రో క్లోరైడ్, లస్సోటెట్రాసైక్లిన్ హైడ్రో క్లోరైడ్, విస్టాటినసంటి ఇతర ఆంటిబయోటిక్సూకూడా మార్కెట్‌లో విక్రయానికి వస్తాయి.

భారతదేశంలోనేగాక, బహుశా ఆసియా ఖండం మొత్తంమీద ఇంత పెద్ద ఆంటిబయోటిక్సు కర్మాగారం మరొకటిలేదు. ఈ సంవత్సరం మే 27వ తేదీన ఇది ఉత్పత్తి ప్రారంభించింది. 1970నాటికి దీని ఉత్పాదక శక్తి పూర్తిగా వినియోగంలోకి వచ్చినప్పుడు సాలుకు 290 టన్నుల మేరకు వివిధ రకాల ఆంటిబయోటిక్సు ఉత్పత్తి చేయగలగుతుంది. పెన్సిలిన్ 75 టన్నులు, స్ట్రెప్టోమైసిన్, టెట్రాసైక్లిన్ చెరి 70 టన్నుల మేరకు తయారవుతాయి.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ రష్యా సహకారంతో ఏర్పాటుచేసిన కర్మాగారంలో ఋషికేశ్ ఆంటిబయోటిక్సు ప్రాజెక్టు ఒకటి.

ఇతర రాష్ట్రాలకు క్రీడాకారుల పలస నిరోధించేదుర్గంకనపడటం లేదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిశంబరు 16— ఈ రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు క్రీడా విదులు పలసపోవటమును అరికట్టే మార్గాలేమీ కనుగొనటం లేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విధాన్యక్షుడ పేర్కొన్నారు. ఇతరచోట్ల ఎక్కువ లాభకరమైన, ఎక్కువవేతనం లభించే అవకాశాలు వారికి ఇవ్వజూపటంతో ఈ రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు క్రీడా విదులు వెళ్లిపోతున్నారని ఆయన పేర్కొన్నారు.

గోషామహల్ పోలీసు స్టేడియంలో 8 వ ఆంధ్రప్రదేశ్ పోలీసు క్రీడోత్సవాల ఆఖరు సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఫుట్‌బాలులోను, వాలీబాలులోను ఇదివరకు రాష్ట్ర పోలీసులు అగ్రస్థానం వహించారనీ, ఇప్పుడు ఆ స్థానం పోయిందనీ, ఇన్స్పెక్టరుజనరలు శ్రీ శివకుమార్ అన్నమాటలను ప్రస్తావించారు.

"క్రీడాకారులను లాగివేసే అలవాటు మంచి ఆట (స్పోర్టు) కాదనీ, అయినా, తామా విషయంలో చేయగలిగిందేమీలేదనీ పేర్కొన్నారు.

—:o:—

ఆర్ టి. సి. కి రు. 3 లక్షలం నష్టం

హైదరాబాద్, డిశంబరు 15: తెలంగాణాలో ఇటీవల విద్యార్థి ఆందోళన సందర్భంగా ప్రభుత్వ రోడ్డురవాణా సంస్థకు రు. 3 లక్షల నష్టం వాటిల్లింది.

ఇందులో రు. 2 లక్షలు నగరంలో జరిగిన నష్టమే వుంది.

సర్వీసులరద్దువలన నష్టం అనివ ఆదాయం ఆటుంచి, యింతనష్టం జరిగిందని నిన్న రోడ్డు రవాణా సంస్థ వారు తెలియచేశారు. నిర్మలలో ఒకబస్సు తగులబెట్టబడింది. వివిధ స్థలాల్లో డ్రయివరులకు కండక్టర్లకు గాయాలైనాయి.

(యు. ఎన్.ఐ.)

—:o:—

ఎ. పి. టి. యు. సి వ్యవహారం

హైదరాబాద్, డిసెంబరు 14: ఆంధ్రప్రదేశ్ క్రీడోద్యోగుల యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణరెడ్డి సంస్థ నుంచి మార్క్సిస్టువర్గమును బహిష్కరించటంపై దానికి వ్యతిరేకంగా ఏడుగురు కార్యవర్గ సభ్యులు అఖిల భారత క్రీడోద్యోగుల యూనియన్ కాంగ్రెసుకు ఆప్షిలు చేశారు.

ఆ 7గురు సభ్యులు నిన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎ. ఐ. టి.యు. సి. నిర్ణయానికి ఎ. పి.టి.యు.సి. కట్టుబడి వుండనిపక్షంలో "మేము ఇతరమార్గాలగురించి ఆలోచించవలసివస్తుంది అని స్పష్టంచేశారు.

తమ నిర్ణయం యెట్టివరిస్థితుల్లోను ఎ. పి. టి. యు. సి. వదలిపోదని కార్యదర్శి శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ పేర్కొన్నారు. క్రీడోద్యోగుల యూనియన్ కాంగ్రెసులోనికి కృతకు మేము నిజబడరాము అని ఆయన ప్రకటించారు.

"ప్రధాన కార్యదర్శి ప్రజాస్వామిక వ్యతిరేక కార్యకలాపాలమూలంగా మాత్రమే మేము ఆందోళనకు దిగవలసి వచ్చింది. నిన్నటి సమావేశంనుంచి వాకౌట్ చెయ్యాల్సి వచ్చింది అని శ్రీబాలాజీదాస్ నిన్న విలేకరుల సమావేశంలో అన్నారు.

విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం

సంఘం కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 16: ఉస్మానియా పాటశాల విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ జి. ఎ. నాగేశ్వరరావు ఇవ్వాళ వెంకట్‌గూడా పాటశాలలో విద్యార్థులపై పోలీసులు విచ్చలవిడ్డంగా అక్రమంగా, ప్రధానోపాధ్యాయుని అనుమతి లేకుండా లోపలికివచ్చి లాటీలతో బాదారని, చాలమందిని నిర్బంధంలోకి తీసుకున్నారని ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

ఈ 17వరకు విద్యార్థులు ప్రశాంతంగా తమ కోర్కెల సాధనకు సమ్మె చేయాలని ఆరోజు హైదరాబాద్ పాటశాల విద్యార్థి నాయకులు సమావేశమై ముందు కర్తవ్యాన్ని నిర్ణయిస్తారని శ్రీ రావు తెలిపారు. విద్యార్థులను వదలిపెట్టాలని ఇవ్వాళ జరిగిన లాటీచార్జ

అధికారభాషా బిల్లుపై కామరాజ్ ఆందోళన

"కేంద్ర సర్వీసులకు తమం భాషాపరిజ్ఞానం చాలనసే హిందీయేతరులు కోరవచ్చు"

న్యూఢిల్లీ, డిసెంబరు 17

లోకసభ ఆమోదించిన అధికార భాషా సవరణ బిల్లు, తీర్మానాల ఫలితంగా, కేంద్ర సర్వీసులలో రిక్రూట్‌మెంట్‌కు తమ భాషలలో వ్యవహారిక జ్ఞానం సరిపోగలదని హిందీయేతర ప్రజలు కోరవచ్చునన్న భయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

శ్రీ కామరాజ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, అలాంటి కోర్కెను నిరోధించడం కష్టం కావచ్చునన్నారు.

భాషా బిల్లుపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి శ్రీ కామరాజ సంకోచించారు. కాని బిల్లు ఫలితంగా భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందని భావిస్తున్నారని ఒత్తిడి చేయగా శ్రీ కామరాజ పై విధంగా చెప్పారు.

అధికార భాషా బిల్లుపై వ్యాఖ్యానించవలసినదని పత్రికా ప్రతినిధులు కోరగా శ్రీ కామరాజు ఇలా చెప్పారు: "దేశ సమైక్యతను పటిష్టం చేయడం మన ప్రధాన ఉద్దేశం కావాలి. ఇంగ్లీషు లేదా హిందీ వ్యావహారిక పరిజ్ఞానంతో కేంద్ర సర్వీసుల రిక్రూట్‌మెంట్‌కు అనుమతించినప్పుడు, తమ సొంత భాషలో యీ సర్వీసుల పరీక్షలకు హాజరు కావివ్వాలన్న హిందీయేతర ప్రజల కోర్కెను మనం నిరోధించ గలిగే పరిస్థితిలో ఉండం. కేంద్ర సర్వీసులకు హిందీ, లేదా ఇంగ్లీషు వ్యవహారిక జ్ఞానాన్ని నిర్బంధం చేసే బిల్లును, తీర్మానాన్ని ఇప్పుడు మనం ఆమోదించాం. ఇది యిం ఏమంటే—కొంత కాలం తర్వాత హిందీ భాషేతర ప్రాంతాల ప్రజలు తమ భాషలలోని వ్యవహారిక జ్ఞానంతో కేంద్ర సర్వీసులలో రిక్రూట్‌మెంట్‌కు కూడా అనుమతించాలని కోరగలరు.

కేంద్ర సర్వీసులకు హిందీ, లేదా ఇంగ్లీషు వ్యవహారిక జ్ఞానాన్ని నిర్బంధం చెయడం వల్ల, హిందీ భాషేతర ప్రాంతాలలో ఇప్పుడు హిందీ చెప్పుకుంటున్న వారు కూడా యికముందు దాని అవసరాన్ని గుర్తించరని శ్రీ కామరాజ భావిస్తున్నట్టు తెలుస్తోంది.

అధికార భాషా సవరణ బిల్లుతో ఎలాంటి సవరణలకైనా తాము వ్యతిరేకమేనని శ్రీ కామరాజ యీ నెల 10వ బెంగుళూరులో కూడా చెప్పారు.

ఈ నెల 19వ జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అధికారభాష సమస్యలోని హార్పులను గురించి ప్రస్తావనకు వచ్చే అవకాశం లేకపోలేదని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

కాంగ్రెస్ మహాసభ సమావేశపు తేదీలను స్థలాన్ని నిర్ణయించాల్సిన ప్రధాన ఉద్దేశం కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మైసూరు మంత్రి రాజీనామా

ఇంకా ఆమోదించని స్థితి

బెంగుళూరు, డిసెంబరు 17: మైసూరు మంత్రి శ్రీ రామారావు రాజీనామాను ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప యింకా ఆమోదించలేదు.

ఈ విషయాన్ని తామింకా పరిశీలించలేదని, శ్రీ రామారావు రాజీనామాను ఆమోదించింది, లేనిది రేపు మధ్యాహ్నం తాము పత్రికా బయటపడ్డ దేరేలోగా తెలియ జేయగలమని నేటి సాయంకాలం శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ రామారావు రాజీనామా లేఖ తమకు అందిన తర్వాత ఆయనను తామింత వరకు కలిసికోలేదన్నారు.

ధర్మవీరతో ఘోష్ సమావేశం

కలకత్తా, డిసెంబరు 17: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడు రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకున్నారు. రాష్ట్రములో ప్రస్తుతం ఏర్పడివున్న పరిస్థితిపై కేంద్ర నాయకులతో చర్చలు జరిపి శ్రీ ధర్మవీర ఢిల్లీనుంచి నేడిక్కడికి తిరిగి వచ్చారు.

ఆస్ట్రేలియా ప్రధాని అదృశ్యం

గాలింపు బృందాల నిరాశ

మెల్బోర్న్, డిసెంబరు 17: నిన్న సముద్రంలో ఈతకని వెళ్ళి, 15 అడుగుల సముద్రపు నీటి నురగ గుండంలో పడి కనిపించకుండా పోయిన ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ హెరాల్డ్ హోల్ట్ బతికివుండి వుంటారనుకోవడానికి గల ఆశ సన్నగిలిపోయింది.

ఆయనకొసం గాలింపు సాగిస్తున్న బృందాల నాయకులు, ప్రధాని సిబ్బంది తమ ఆశ వదులుకోలేదని చెబుతున్నప్పటికీ, ప్రమాదంలోని సుడిగుండాలు ఆయనను లోతుకు ఈడ్చుకు పోయి ఉంటవని స్థానిక దైవజ్ఞులు విశ్వసిస్తున్నారు.

ఆయన కనబడలేదన్న ఆశ గోదరించక పోయినప్పటికీ, దిక్కుతోచని స్థితిలో ఆయన ఒడ్డుకు కొట్టుకు పోయి ఉండొచ్చునని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బార్డ్ హిల్ నిన్న అర్ధరాత్రి పేర్కొన్నారు.

ఉపప్రధాని ప్రధానిపదవి స్వీకరించే సూచన

శ్రీ హోల్ట్ కనం జరిగే గాలింపు విషయమై తన ఉపప్రధాని శ్రీ జాన్ మెక్‌ఈవిన్ ప్రధానిగా ప్రమాణస్వీకారంచేయవచ్చునని సిడ్నీలోని వర్గాలవారు చెప్పారు.

శ్రీ హోల్ట్ అదృశ్యంపై పొటాటం పట్ల అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌లో మరో పెక్కురు ప్రపంచ నాయకులు దిగ్భ్రాంతిని, తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

అధ్యక్షులు జాన్సన్ కాన్‌బెర్రాలోని అమెరికా రాయబార కార్యాలయానికి ఫోన్ చేసి, భయభ్రాంతమైన వార్త తెలిస్తే, రాత్రయినా సరే అయినా తమకు తెలియ జేయాలని ఆదేశించారు.

కొన్ని వారాల క్రితం శ్రీ హోల్ట్ యీ ప్రదేశంలో సముద్రంలో దాదాపు మునిగిపోయారని, జెస్సవారు తొడుగుకునే పొడ రక్షణలు ఆయన పాదాలకు ఉండడం మూలాన ఆయన అప్పుడు రక్షింపబడ్డారని ఆయనసిబ్బంది లో ఒకరు చెప్పారు. తనను దాదాపు ముంచివేసిన సముద్రంపై తాముగా విజయోన్మాదంపొందించ గలమని శ్రీ హోల్ట్ సముద్రానికిబుజబుజ చేసి చూపు దల్పినట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

ఏప్రభుత్వమూ హింసా చర్యలను సహించదు

ఐక్య సంఘటన నాయకులు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఘోష్ విమర్శ

కలకత్తా, డిసెంబరు 17—

ప్రభుత్వం అని పేరు చెప్పుకునే ఏ వ్యవస్థకూడా ఏ వైపు నుంచి వచ్చిన హింసనూ సహించ లేదని, అంతేకాక అత్యావసరమైనదానికన్నా ఎక్కువ బలాన్ని ఏ ప్రభుత్వం ప్రయోగించదానని, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నేడిక్కడ అన్నారు.

ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఐక్యసంఘటన అసెంబ్లీయాలో కొందరు హింసాచర్యలకు పాల్పడడం తమకు విచారం కలిగిస్తున్నదని ఆ చర్యలను ఎదుర్కొనడానికి పోలీసులు ప్రయత్నిస్తే, పోలీసులు లాఠీచారాలు జరుపుతున్నారని వారు ఎల్లప్పుడూ కేకలు వేస్తారని పేర్కొన్నారు. ఇవి కేవలం నిష్టులు అనుసరించే 'సువరిచిత ఎత్తుగడలని ఆయన అన్నారు.

రైతులు, కార్మికుల మద్దతును సంపాదించుకొనలేక పోయిన ఐక్య సంఘటన నాయకులు 'తేలికగా ప్రజల విజయమయ్యే యువ విద్యార్థులను లక్ష్యంగా పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. తమ జీవితకలమంతా తాము విద్యార్థిగానే వున్నామని, విద్యార్థులను తాము ప్రేమిస్తామని ఆయన పేర్కొన్నారు.

'కాని వారు తమ స్కూళ్ళు, కాలేజీల ఆవరణల్లో నుంచి పోలీసులపై బాంబులు, టపాకాయలు, రళ్ళు విసరడం ప్రారంభిస్తే, విద్యా సంస్థలు పవిత్రమైనవని, అందువల్ల తమపై చర్య గైకొనే వీలు లేదని వారు కోరడం ఎలా వీలుపడుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

అన్నివిధాల వారు హింసను వర్జించాలని వారి ప్రయోజనాలను శ్రద్ధగా పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు.

'సత్యాగ్రహం పేరుతో శ్రీ అజయ్ ముఖర్జీ చేయనున్న పనికి నైతికమైన ప్రాతిపదిక లేదని ఆయన విమర్శించారు. మెజారిటీ లేనప్పుడు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏ మంత్రిత్వమూ అధికారంలో ఉండజాలదనీ అందువల్ల శ్రీ ముఖర్జీ చేయనున్నది 'సత్యాగ్రహం కాక 'దురాగ్రహం అవుతుందని డాక్టర్ ఘోష్ పేర్కొన్నారు.

ఐక్య సంఘటన ఉద్యమం

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వాన ఐక్యసంఘటన నాయకులు రేపు మధ్యాహ్నం టూర్బు స్క్వేర్‌లో 144 సెక్షన్ ధిక్కరిస్తారు. ఉధృతంగా వారం రోజులపాటు జరుగనున్న శాసనోల్లంఘన నోద్యమంలోనే ప్రారంభమవుతున్నది.

ఐక్య సంఘటన ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియ చేస్తూ, సచివాలయానికి జరిగే ఊరేగింపులో శ్రీ నిరంజన సేన్‌గుప్తా (అతివాద కమ్యూ.) శ్రీ కాశీకాంతమైత్రా (ఎస్. ఎస్. పి.), శ్రీ [illegible] (అతివాద కమ్యూ.), డాక్టర్ [illegible] (ఫార్వర్డ్ బ్లాకు) వంటి నాయకులు పాల్గొంటారని చెప్పారు.

కొత్త మదింపు ప్రకారం నిజాం ఆస్తిపై పన్ను

పనులు చేయవలసిందిగా కమీషనర్‌కు ఆదేశం

హైదరాబాద్, డిసెంబరు 16: కొత్త మదింపు రేట్ల ప్రకారం నిజాం ఆస్తిపై పన్ను పనులు చేయవలసిందిగా, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం కమీషనర్‌కు ఆదేశించింది.

హైదరాబాద్ కార్పొరేషనుకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య చాలా కాలంగా జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల అనంతరంకమీషనుకు పై విధంగా ఉత్తర్వు చేయటం జరిగింది.

ఇన్ని సంవత్సరాలనుంచి ఏకమొత్తంగా సంవత్సరానికి రు. 50 వెలు పన్ను అంగీకరించినందువలన తనకు రు. 4.8 లక్షల ఆదాయం నష్టం అయిందని కార్పొరేషన్ పేర్కొంది. ఇప్పుడు సంవత్సరానికి, రు. 3.35 లక్షలు నిజాం ఆస్తిపై పన్ను చేయాలని కార్పొరేషను మదింపు చేసింది.

నిజాం ఆస్తిపై పన్ను క్రిందరు. 48 లక్షలు రావాలని కార్పొరేషను తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి క్లెయిము పంపింది.

ఇంతకాలంనుంచీ కార్పొరేషను ఒప్పందం చేసుకొన్న మొత్తాన్ని పన్నుగా తీసుకొన్నది కాబట్టి ఆట్టి క్లెయిము పెట్టే వీలు లేదని కేంద్ర ప్రభుత్వం జవాబిచ్చింది. మాజీ సంస్థానాధీశునికి ఇదివరకటి హైదరాబాద్ ప్రభుత్వం యిచ్చిన గ్యారంటీ సవరించి యిచ్చే కన్సెషనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ ప్రభుత్వంగా భరించవలసి వుంటుందని దేశీయాంగశాఖ తన కడపటి లేఖలో తెలియచేసింది.

ఇట్టి విషయాలలో భారత ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వాలు లోనయే వ్యయాలను భర్తీ చేసేబాధ్యత వుండదు, అని కూడా దేశీయాంగశాఖస్పష్టం చేసింది.

సంస్థానాధీశుల ప్రధాన నివాసాలను ఇండ పన్నునుంచి మినహాయించాలని కూడా కేంద్రం రాష్ట్రాలకు సూచించింది.

ప్రస్తుతం నిజాంకు కింగ్ కోఠి, ఫలకనుమా చెమౌహల్లా లతితర ప్రాసాదాలు అనేకం పూర్వపు నిజాంనుంచి వారసత్వంగా సంక్రమించినై. కాని యిప్పటి నిజాం మీర్‌బర్కతాలీఖాన్, కింగ్‌కోఠిలో కాక, పెరేజంబారా హిల్సులో ఒక ఆధునిక భవనంలో వుంటున్నారు. (యు. ఎస్. ఐ.)

ఉస్మానియా యూనివర్శిటీ: బి. ఏ. ఫలితాలు

హైదరాబాద్, డిసెంబర్ 17: 1967 నవంబరులో జరిగిన బి. ఏ. న్యూ రెగ్యులేషన్లు పరీక్షా ఫలితాలు:—

మొదటి సంవత్సరం:— 9 11 12 17 19 24 25 26 28 32 33 36 37 39 40 46 47 127 29 30 32 36 39 61 63 66 212 14 16 29 32 35 37 48 50 52 54 57 58 63 65 69 70 72 360 65 68 74 76 79 81 86 87 92 93 94 95 404 59 61 519 24 30 33 34 35 40 634 38 76 86 722 23 51 52 58 61 909 73.

1002 73 74 162 280 87 89 93 96 97 98 300 02 03 04 07 27 28 29 32 34 36 37 478 607 895 967 2023 48 15008

రెండవ సంవత్సరం:— 2151 54 56 57 59 60 66 258 59 86 321 24 26 27 28 30 32 33 34 41 45 488 91 92 504 05 11 12 నుంచి 18 20 22 26 27 33 612 24 25 28 30 31 33 34 84 87 92 737 61 62 65 92 811 14 16 17 24 902 04 43 45 3028 29 30 31 32 141 220 81 334 35 38 39 నుంచి 41 43 44 45 47 49 నుంచి 52 54 57 58 59 72 78 81 82 90 416 615 752 951 52 70 71 4001

పార్ట్ I

ఫస్ట్‌క్లాస్: మెరిట్ ప్రకారం:— సి. కె. చక్రవర్తి. ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా యూనివర్శిటీ, 2902

సయ్యదీ అలీ జైదీ: 2488.

సెకండ్‌క్లాస్:—నంబర్లవారీగా:—2151 56 57 59 60 66 67 259 332 492 511 12 792 909 3030 141 42 338 44 45 47 49 50 54 58 952 4001

పాస్‌క్లాస్ నంబర్లవారీగా:— 2153 54 258 85 86 324 26 27 28 30 34 41 45 55 56 489 91 502 04 05 10 13 14 15 16 17 18 20 22 26 27 33 34 50 611 12 24 25 28 30 31 34 77 79 80 82 84 నుంచి 90 92 701 34 37 38 61 62 65 67 94 811 12 14 16 17 24 28 904 43 45 50 3028 29 31 32 220 81 82 89 334 35 36 39 40 41 43 51 52 55 57 59 70 72 78 81 82 90 93 416 615 47 752 848 950 51 70 71 4012

20—12—67 తరువాత మార్కుల జాబితాలు ఆయా కాలేజీ ప్రిన్సిపాల్స్‌నుండి పొందవచ్చును.

ప్రయోగాత్మక విద్యార్థులకు మార్కుల జాబితాలు వారు పరీక్షా దరఖాస్తులలో ఇచ్చి వున్న అడ్రసుకు పంపబడును.

బి. ఏ. ఫైనల్ పార్ట్ I

ఫస్ట్‌క్లాస్:—4244 ఎం. వెంకటప్పయ్య ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ, వరంగల్.

సెకండ్‌క్లాస్:— 4111 55 240 241 67 93 308 55 59 89 423 52 55 698

థర్డ్‌క్లాస్:— 4102 07 08 09 113 26 27 28 37 40 53 54 56 68 85 86 87 88 90 నుంచి 93 97 98 నుంచి 202 15 18 31 33 34 35 36 38 39 42 45 నుంచి 49 68 69 70 71 73 75 76 85 86 88 97 304 07 50 56 81 82 86 424 27 29 32 46 48 49 51 53 501 05 07 36 63 64 91 95 96 98 600 01 02 నుంచి 08 11 12 నుంచి 20 22 24 25 26 46 56 67 69 75 76 94 95 704 06 13 14 33 39 42 55 56.

హోటళ్లు, బేకరీలకు చౌక ధరకు పంచదార సప్లయి

గుంటూరు సభలో విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 16—హోటళ్ళు, బేకరీలు, మిఠాయి దుకాణాలు, కూల్ డ్రింక్సు దుకాణాల వారిని వినియోగదారులుగా పరిగణించి ప్రభుత్వం కేటాయింపులలోని 60 శాతం పంచదారనుంచి వీరి అవసరాలకు తగిన పంచదార సరఫరా చేయాలని విన్నపాయం త్రం ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

స్థానిక హోటళ్ళు, బేకరీలు, కూల్ డ్రింక్సు దుకాణాలు, మిఠాయి దుకాణాల యజమానుల సంఘాల సంయుక్త సమావేశం నిన్న సాయంత్రం భారత వాణిజ్య మండలి కార్యాలయంలో జరిగింది. శ్రీ నడింపల్లి సరిపోంపారావు అధ్యక్షత వహించారు. శ్రీ కిషన్ లాల్ స్వాగతం చెప్పారు.

40 శాతం పంచదారపై కంట్రోలు తొలగించిన ఫలితంగా పంచదార ధర మార్కెట్‌లో పెరిగిపోయినందున పై సంస్థలవారు తమ వ్యాపారాలను కొనసాగించడానికి తీవ్ర యిబ్బందులకు గురి అవుతున్నారని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్త పరిచారు.

గుంటూరు పట్టణ హోటళ్ల యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రావు (సనంగిన్నూ, 1963 నుంచి పై సంస్థల సభ్యులు తమ వ్యాపారాన్ని నిర్వహించుటం అత్యంత క్లిష్టంగా తయారైనదని చెప్పారు. పంచదార, గోధుమ, గోధుమ ఉత్పత్తులు బ్లాక్‌మార్కెట్‌లోకి పోతున్నాయని, ఆదరలకు తెచ్చి వ్యాపారం నిర్వహించడం హోటళ్ల వారికి కష్టసాధ్యంగా తయారైనదనిఆయన చెప్పారు. హోటళ్ల వారు ధరలు పెంచుతున్నారనే అపోహ వుందని, క్వింటాల్ రు. 500 లకు పైగా కొనుగోలు చేసి వ్యాపారం ఎలా నిర్వహించగలరని ప్రజలు అర్థం చేసుకోవాలని శ్రీ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

భారత వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీవేమూరి గుర్నాథం మాట్లాడుతూ, వ్యాపారులు ఎవరికీ యిబ్బందులు వచ్చినా వాటి పరిష్కారానికి అందరూ సమైక్యంగా ఆందోళన చేయాలని కోరారు.

క్రియుతులు డి. హనుమంతరావు, సూర్యదేవర దివాకర్, కె. పిచ్చయ్య, అప్పావురావు సూర్యప్రకాశరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ నడింపల్లి సరసింహారావు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వ విధానాన్ని నిశితంగా విమర్శించారు. ప్రభుత్వమే అరాచకాన్ని సృష్టిస్తున్నదని, అందోళన చేయకపోతే లొంగే స్థితిలో లేదని, కావున వ్యాపార సంఘాలు ఆందోళన చేసి తమ కష్టాలను తొలగించుకోవాలని శ్రీ నరసింహారావు చెప్పారు.

ఆహార ధాన్యాలు, పంచదార, గోధుమలి గోధుమ ఉత్పత్తులు పై సంఘాల సభ్యులకు విరివిగా సరఫరా చేయాలని సమావేశంలో మరో తీర్మానం ఆమోదించారు. అమ్మకం పన్ను మినహాయించాలని ఒక తీర్మానం చేశారు. పంచదార సమస్య పరిష్కారానికి పై నాలుగు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులుగా ఐక్య కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు.

హోటల్ యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

—:o:—

శ్రీ జి. తులసీ రామారావు కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 13: సికింద్రాబాద్ దక్షిణ మధ్యరైల్వే సీనియర్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీర్ (హెడ్ క్వార్టర్సు) శ్రీ జి. తులసీరామారావు గుండెజబ్బు (కొరోనరీ థ్రాంబసిస్) వచ్చి రైల్వే హాస్పిటల్‌లో డిశంబరు 10వ తేదీన 54 సంవత్సరాల వయస్సులో మరణించారు. వారికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీరామారావు ఆగస్టు 29, 1936వ తేదీన అప్పటి నైజాం స్టేట్‌రైల్వేసందు సబ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు (టెలిగ్రాఫు) గా చేరారు. 1948 జూలైలో ఎలక్ట్రికల్స్ ఇన్‌స్పెక్టరీ (టెలిగ్రాఫు)గాను, 1951 మేలో అసిస్టెంటు ఎలక్ట్రికల్స్ ఇంజినీరుగాను అభివృద్ధి చెందారు. మధ్యరైల్వేలో భూసావలీ, బొంబాయి, మరియు సికింద్రాబాద్‌లలో ఆయన అసిస్టెంటు సిగ్నల్‌అండ్ టెలికమ్యూనికేషన్సు ఇంజినీరుగా పనిచేసి జనవరి 3, 1966వ తేదీన సికింద్రాబాద్‌లో డివిజనల్ సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజినీరుగా నియమింపబడ్డారు. దక్షిణ మధ్యరైల్వే ఏర్పడిన తరువాత శ్రీ రావు నవంబరు 28, 1966వ తేదీ సీనియర్ సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజినీరు (హెడ్‌క్వార్టర్సు)గా బదిలీచేయబడ్డారు.

పలువురు స్నేహితులు, సహోద్యోగులు, బంధువులు, ఆఫరు సారిగా ఆతనిని చూచేటందుకు ఆసుపత్రికి వెళ్ళారు. మొదటగా వచ్చిన వారిలో రైల్వేజనరల్ మేనేజరు శ్రీ డి. ఎస్. చోప్రా వున్నారు. ఆయన మృతదేహానికి అంత్యక్రియలు జరిగినప్పుడు కూడా పలువురు హాజరై నారు.

ఆస్ట్రేలియా సాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: ఆస్ట్రేలియా లోని కుష్ఠువ్యాధి నుండి విముక్తి, ఉద్యమంవారు నెలకొల్పిన 240 పేదవాళ్ల నిధినుండి ఆంధ్రలో యువ కర్షక శిక్షణా కేంద్రానికి, మద్రాసులోని "పేషంటోర సరఫరానికి ధన సహాయం అందిస్తున్నది.

ఈ విషయాన్ని ఆస్ట్రేలియా హైకమిషన్ కార్యాలయం ఇవ్వాళ జారీ చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేతాజీ బొమ్మ ఢిల్లీలో వీరోచిత స్వాగతం

ఎర్రకోటలో ప్రదర్శన: బోస్ ఆశించిన దేశ ఐక్యతను సాధించాలని రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: నేడు కలకత్తా నుంచి ఇక్కడికి తీసుకువచ్చిన నేతాజీసుభాష్ చంద్రబోస్ ఖడ్గానికి ఎర్రకోటలో యూ రోజు సాయంకాలం వీరోచిత స్వాగతం ఇచ్చారు. భారత జాతి తరపున యీ ఖడ్గాన్ని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ స్వీకరించారు.

ఈ ఖడ్గాన్ని దివార్—ఎ—అమ్‌లో నేటి బుధవారం వరకు ప్రజల దర్శనార్థం ఉంచుతారు.

"నేతాజీ జిందాబాద్ అని ప్రజలు నినాదాలు చేస్తుండగా, రాష్ట్రపతి యీ ఖడ్గాన్ని స్వీకరించారు.

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాన మంత్రి శ్రీమతిఇందిరాగాంధి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పార్లమెంటు సభ్యులు యీ ఉత్సవానికి హాజరయ్యారు.

ఖడ్గంతోపాటు నేతాజీ ఉపయోగించిన టోపీ, బూట్లు కూడా తీసుకు వచ్చారు.

ఈ వస్తువులకు రాష్ట్రపతి పూలమాల వేసి, ప్రజల దర్శనం నిమిత్తం వీటిని ఆవిష్కరించారు. ఆజాద్ హిందూఫౌజ్ సర్వ సైన్యాధ్యక్షుడుగా నేతాజీ వీటిని ఆలంకరించారు.

డాక్టర్ హుస్సేన్ తర్వాత ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి దేశీయాంగమంత్రి శ్రీ చవాన్, విద్యామంత్రి శ్రీత్రిగుణసేన్ నేతాజీఖడ్గానికి పూలమాలలు వేశారు.

అంతకు ముందు ఢిల్లీ రైల్వేస్టేషనులో నేతాజీ ఖడ్గానికి లోకసభ సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ఢిల్లీ పాలక మండలి అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. ఆద్వాని స్వాగతంఇచ్చారు. స్టేషన్ వద్ద ఢిల్లీ పాయుధ పోలీసులు ఖడ్గానికి గౌరవ వందనం చేశారు.

ఖడ్గాన్ని, ఇతర ఏ వస్తువులను ప్రదర్శనకు రాష్ట్రపతి ప్రారంభిస్తూ చేస్తూ, దేశానికి మరో రూపంలో స్వాతంత్ర్యాన్ని తేవాలని కృషి చేసిన నేతాజీ భారత దేశ ప్రజలకు చిరపరిచితులే అన్నారు. ఆయన నెలకొల్పిన భారత జాతీయ సైన్యం దేశానికి స్వాతంత్ర్యాన్ని తెలకపోయినా, శీఘ్రంగా దేశం స్వాతంత్ర్యాన్ని పొందడానికి యిది సహాయపడిందన్నారు.

దేశాభ్యుదయానికి ఐక్యత ప్రధాన అవసరమంటూ, దీనినే నేతాజీ కాంక్షించారన్నారు. దేశంలోని వివిధ వర్గాల సమైక్యతకు ఆయన విముక్తి ఉద్యమం మంచి ఉదాహరణ అన్నారు. నేతాజీ ఆశయాలను ఎదుటలో పెట్టి ఉత్తేజాన్ని యీ ఖడ్గం ప్రజలకు కలుగచేయగలదనే ఆశిస్తున్నానన్నారు. నేతాజీ ఆశయాలయిన దేశ సమైక్యతను సాధించిన నాడే ఆయనకు నిజమైన కృతజ్ఞత కలదన్నారు.

ఉపరాష్ట్రపతి, ప్రధాని కూడా రాష్ట్రపతి భావాలతో ఏకీభవించారు.

నేతాజీ కనుగొన్న "జైహింద్" నినాదం చాలా అద్భుతమైనదనీ, ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షనే కాక కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు ఐకమత్యాన్ని కూడా యీ పదం సాధించిందని వీరు అన్నారు.

నేడు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పేదరిశీయుస్సును సాధించడానికి అలాంటి కాంక్ష అవసరం అని శ్రీమతి గాంధి అన్నారు.

నేతాజీ "చలో ఢిల్లీ" నినాదాన్ని శ్రీమతి గాంధి ప్రస్తావించి ఎర్రకోటను స్వాధీన పరచుకొనడం ఆయన తుది లక్ష్యమన్నారు. నేతాజీ ఇక్కడికి రాలేకపోయిన ఆయన ఖడ్గం రావడం సంతోషకరమన్నారు నేతాజీ ధైర్యానికి, వీరత్వానికి యీ ఖడ్గం చిహ్నమన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో నేతాజీతో సాన్నిహిత్యం గల ఉపరాష్ట్రపతి శ్రీ గిరి మాట్లాడుతూ నేతాజీ ఎంత దూరదృష్టి కలవారో దేశంలో ప్రజాస్వామ్య పరిపాలనా విధానానికి పునాది వేసినది ఆయనేనని అన్నారు. భారత దేశం పరిపాలకబద్ధమైన అభివృద్ధిద్వారానే నిజమైన సోషలిస్టు దేశం కాగలదని నేతాజీ భావించారన్నారు.

జనసంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, నేతాజీ సమాధి శ్రీ సి. సి. దేశాయ్ (స్వ) మున్నగు వివిధ రాజకీయ పార్టీల నాయకులుకూడా హాజరైనారు. వారు నేతాజీకి పుష్పార్చన అర్పించారు.

దహోమీ పాలన సైన్యం హస్తగతం

కోటూనూ, డిసెంబర్ 17: నేటి తెల్లవారుజామున దహోమీలో జరిగిన తిరుగుబాటులో అధికారాన్ని సైన్యం హస్తగతం చేసుకున్నది.

ఉత్తర బిల్లా సైనిక కమాండర్ కమాండెంట్ కెరెనోవ్, కమాండెంట్ కావాన్‌డెడీ నాయకత్వాన సాయుధదళాలు యుద్ధదుస్తులు ధరించి దహోమీ అధ్యక్షుడు జనరల్ క్రిస్టోఫర్ సోగ్లో నివాసాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తున్నది.

దహోమీ సాయుధదళాల కమాండర్ లెఫ్టినెంట్ కర్నల్ ఆరీ నివాసాన్ని, కోటూనోలోని సైనిక కమాండర్లు, సైనిక విప్లవ సంఘం అధ్యక్షుడు అయిన కమాండెంట్ సెంజోగాన్ గృహాలను కూడా వారు చుట్టుముట్టారు.

వారం రోజులపాటు సాగిన కార్మిక వివాదాల అనంతరం శాంతిరుగుబాటు జరిగింది. వివాదాలకాలంలో దేశం సార్వత్రిక సమ్మెకు గురికావడం ఎదిస్థితి నెలకొంచింది.

కోటూనూ ప్రశాంతంగానే ఉన్నది. సైనికాధికారుల చర్య ప్రజలకనికి యింకా తెలియరానట్లు గోచరిస్తున్నది.

తిరుగుబాటు అనంతరం లెఫ్టినెంట్ కర్నల్ ఆరీ, కమాండెంట్ సెంజోగాన్ సాయుధ అంగరక్షక ఫైజో రిపబ్లికనికి పారిపోవడానికి వెళ్లారు. అక్కడ అప్పటికే సమావేశం జరుగుతున్నది.

ఆహారోత్పత్తిని పెంచండి

క్రాంప్‌టన్-యస్ యఫ్ పంపు సెట్టులు మరియు క్రాంప్‌టన్ స్టార్టర్లతో

క్రాంప్‌టన్-యస్ యఫ్ పంపుసెట్టులు: సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైనుకావింపబడి. క్రాంప్‌టన్ స్టార్టర్లతో మీ పొలాలకు నీరు పెట్టుకోడానికి విశిష్టమైనవి. అతికక్కువ ఖర్చుతో నిర్వహించవచ్చు. రిపేరీలుండవు. సాధారణ జాగ్రత్తతో విడిభాగాల పిరియాయింపు అవసరముండదు. క్రాంప్‌టన్ మోటారులు: స్ట్రీన్ రక్షణ గలవి లేక 'A' క్లాస్ ఇన్సులేషన్‌తో ఎంత మాత్రము కారని ఎన్‌క్లోజర్. 1 H.P. నుండి 10 H.P. రేటింగులవరకు 'E' క్లాస్ ఇన్సులేషన్‌తో పాను చేతచల్లబడేవి. తయారు చేయువారు: క్రాంప్‌టన్ గ్రీవ్స్ లిమిటెడ్, బాంబాయి.

క్రాంప్‌టన్-పార్కిన్‌సన్ లిమిటెడ్, ఇంగ్లండు వారి లైసెన్సును అనుసరించి.

SF. పంపులు—క్రాంప్‌టన్ మోటారులకు అనువుగా బేస్ ప్లేటులతోను వంగే ఫ్లెక్సిబుల్ కప్లింగులతోను. తయారు చేయువారు: సుబ్బయ్య పాండరీ,

గంటల పంచాంగం

శ్రీ ప్లవంగనామ సం. మార్గశిర బ. విదియ 1967 సం. డిశంబరు 19 మంగళవారం. మంగ: విది య : ఉ. 6.55. పునర్వసు: సా. 6.45. శే. వర్జ్యం : 7.51 వరకు. రా. 3.9 మొదలు 4.39 వరకు.

1967 సం. డిశంబరు 20 బుధవారం బుధ: విదియ : ఉ. 7.19, పుష్య మి: రా. 7.32. వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సరవ ధర్మ పథములెల్లన్
మహాభారతము

శ్రీ ప్లవంగనామ సం. మార్గశిర బ. విదియ
మంగళ వారం

అధికార భాషా సవరణ బిల్లు

—:o:—

అధికార భాషా సవరణ బిల్లును వదిరోజులపాటు నానా గందరగోళం అయిన తరువాత ఎట్టకేలకు లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లును ఆదిలో ప్రతిపాదించిన ఎద్దతిలో నాగితే నిచ్చినట్లయితే వ్యవహారం సులభంగా తేలిపోయేదేమో కాని హిందీ దురభిమానుల ఔద్ధత్యానికి లొంగి ప్రభుత్వం లేటెస్టు మార్పులు చేయడంతో రభస తప్పలేదు దాని బిలులో చేసిన ఈ మార్పులవల్ల హిందీ వాదులను ప్రభుత్వం సంతృప్తిపరచగలిగిందా? అంటే అదీ లేదు పైగా హిందీయేతరులకు మొదట్లో భాషా బిల్లుపై ఉన్న సదభిప్రాయాన్ని కూడా కోల్పోవలసి వచ్చింది. అంటే ఏలక్ష్యంతో ప్రభుత్వం ఈ పనిని సంకల్పించిందో ఆ లక్ష్యం నెరవేరకుండా పోయింది.

1963 అధికార భాషాదట్టం హిందీయేతర రాష్ట్రాలకు సంతృప్తికలిగిందా లేదు గాబట్టి కీ. శే. నెహ్రూ, లాల్‌బహదూర్‌ల హామీలకు చట్ట రూపం ఇవ్వాలనే సంకల్పంలో ఈ బిల్లు లోబడికి ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించే విషయంలో పదబాలాన్ని ఖచ్చితమైన అర్థం వచ్చేలా సవరించి ఉంటే సరిపోయేది. అలా చేయకపోగా కీలక మైనాన్లాజులలో మార్పు చేయడం జరిగింది. ఈ మార్పుల వల్ల ఇంగ్లీషుకుండవలసిన ప్రతిపత్తి తగ్గి హిందీది పైచేయి అయిపోయింది. హిందీ రాష్ట్రాలతో పోల్చుకుంటే, రాష్ట్రాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల సంగతి ఎలాఉన్నా, కేంద్రంలో, కేంద్ర సంస్థలలో ఉద్యోగాల విషయంలో మాత్రం, తాము విధేయులకు గురియైనామన్న బయం, అనుమానం హిందీయేతర రాష్ట్రాలకు కలగడానికి కారణం ఇదే. ఈ సంగతి జేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ కూడా అంగీకరించక తప్పలేదు.

బిల్లులో చేర్చిన మార్పువల్ల కేంద్ర కార్యాలయాలలోను, కేంద్ర ప్రభుత్వ సంస్థలలోనూ, వివిధ శాఖలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు హిందీ భాషలో తగినంత పరిజ్ఞానం వచ్చేవరకూ అనువాదాలతో హిందీ, ఇంగ్లీషులలో కొనసాగించవచ్చునన్నారు. ఇది ఇప్పుడు ఉద్యోగులుగా ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని, ఉత్తరోత్తరా హిందీ పరిజ్ఞానం ఉన్నవారినే ఉద్యోగులుగా తీసుకుంటారని అర్థం అంటే అప్పుడు హిందీయేతర రాష్ట్రాలలో కేవలం ఇంగ్లీషు వచ్చిన వారికి సాధ్యం ఉండదని అనుకోవాలి. కేంద్ర సర్వీసులలో ఉద్యోగులుగా చేరే వారికి ఇంగ్లీషు లేదా హిందీ వచ్చిఉండాలన్నది మరొక మార్పు. ఇక్కడ కేవలం హిందీయేతర రాష్ట్రాలవిట్లు మాపిం ప్రధానమైన విదుకుణ. హిందీయేతర రాష్ట్రాల నుంచి కేంద్ర ఉద్యోగాలకాశించేవారు మాతృభాషతోపాటు ఇంగ్లీషు నేర్చుకొని తీరాలి, హిందీ మాతృభాషగల వారికి అభాషఎలా గూవచ్చి ఉంటుంది గనుక ఇంగ్లీషు నేర్చుకోవలసిన బెడద లేదు. ఇట్లా కాకుండా కేంద్ర సర్వీసులలో చేరే వారికి అంతర్జాతీయ భాషఅయిన ఇంగ్లీషు, అనుసంధాన భాష అయిన హిందీ కూడా వచ్చి ఉండాలని అంగీకరించి ఉన్నట్లయితే బాగుండేది. అన్నడు హిందీయేతరులతో పాటు హిందీ వారు కూడా ఇంగ్లీషు నేర్చుకోవలసి ఉండేది. ఒక వైపు అన్ని రాష్ట్రాలు త్రిభాషాసూత్రాన్ని అమలు జరపాలని, అమలు జరిపేందుకు తగిన దర్యలు తీసుకోగలమని అంటున్నప్పుడు కేంద్ర సర్వీసులకు ఈ రెండు భాషలు వచ్చివుండాలని నిర్దేశించి ఉంటే తప్పులేదుకదా! పైగా ఇంగ్లీషు పరిజ్ఞానం మాత్రంతో ఉద్యోగాలలో చేరినవారు ప్రొబేషన్ కాలంలో హిందీని నేర్చుకోవాలని శ్రీ చవాన్ అన్నారంటే హిందీకి ఇస్తున్న అధికత్వతి ఎంతో అర్థం అవుతుంది. కనుక ఇక్కడ త్రిభాషా సూత్రం అన్నది వట్టి కన్నీటి తుడుపు హిందీరాష్ట్రాల వారు ఇంగ్లీషునుగాని మరో ప్రాంతీయ భాషనుగాని నేర్చుకోవలసిన అగత్యం లేదు అక్కడ త్రిభాషా సూత్రం అమలు జరుగుతుందనుకోవడం భ్రమ. పోతే కేంద్ర ఉద్యోగాలకు సంబంధించినంతవరకు, భాషా ప్రాతిపదికపై హిందీయేతర రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే జనాభా దామాషాను అనుసరించి కోటాల నిర్ణయించడం ఒక్కటే మార్గంగా కనిపిస్తుంది. ఇవ్వటి ఈ ధోరణి మార్చుకోకుండా ఇలాగే సాగితే, ఉద్యోగాల కోటా విషయం ఒక సమస్యగా తలెత్తి తీడెం తప్పనిసరి.

కేంద్రము, హిందీ వాదులు ఒక్క విషయం గ్రహించాలి. హిందీయేతర రాష్ట్రాలన్నీ హిందీకి విముఖం అనుకోరాదు ఆ రాష్ట్రాల వారు హిందీ నేర్చుకోరని కాదు. ఆ భాష పరిపుష్టమై అభివృద్ధి చెందుతున్నకొద్దీ హిందీయేతరులు దానిని నేర్చుకోవాలని అభిలషించడం సహజం. అది ఐచ్ఛికంగా జరిగేస్తుంది ఉండే సౌలభ్యతతో విస్తృతి బలవంతంపై నాధ్యంకాదు కాని ఇటీవల ఢిల్లీ, యు.పి. లలో జరిగిన హింసా పూరిత ఆందోళనలనుబట్టి దేశం మొత్తం మీద బలవంతంగా రుద్దాలన్నదే హిందీ వాదుల ఉద్దేశ్యంగా వ్యక్తమైంది. దేశంలో 14 భాషలు జాతీయ భాషలుగా గుర్తించినప్పుడు కేవలం అనుసంధాన భాషమాత్రం అయిన హిందీ ఒక్కటే జాతీయభాష అన్నట్లు ఇతరులపై రుద్ద ప్రయత్నించడం పరిపాటికరం. దేశంలో అనైక్యత ప్రబలవచ్చు నన్న భయానికి ఇటువంటి ప్రయత్నాలే కారణం.

ఈ బిల్లు ఆమోదంతో పని తీరిపోయినట్లు తృప్తిపడక అదనంగా హిందీ యేతరులు ఎదుర్కోవలసివచ్చే చిక్కులను అర్థం చేసుకొని అవసరమైన మార్పులకు ప్రభుత్వం సిద్ధపడితే అంతా సమరసంగా తేలిపోయి భాషా సమస్య ఒక విధంగా పరిష్కారం కాగల అవకాశం ఉంటుంది.

ఆస్ట్రేలియా ప్రధానికై అన్వేషణ ఆపివేత

వాతావరణం సరిగాలేని కారణంగా

మెల్‌బోర్న్, డిసెంబరు 18 : విస్తన సముద్రంలో ఈతకువెళ్లి అదృశ్యుడైన ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ జాడను గురించి తెలుసుకొనేందుకు జరుపుతున్న అన్వేషణను నేడు వాతావరణం సరిగాలేని కారణంగా నిలిపివేశారు. మళ్లీ ఈ అన్వేషణ ప్రారంభించబడేది రేపిని తెలియదు. ఇకూడరు దక్షిణంగా 60 కిలోమీటర్ల దూరంలో వున్న పోర్ట్‌సీ వద్ద నేడు భారీవర్షం కురుస్తున్నది. ఆస్ట్రేలియా ప్రధాని విస్న ఈతకు వెళ్లి ఇక్కడే మునిగిపోయినట్టు భావించబడుతున్నది. నేడు తెల్లవారు జామునుంచి కొంతసేపు జరిపిన అన్వేషణలో ఒక హెలికాప్టర్ సముద్రంలో పెద్దషార్క్ చేపను కనుగొన్నది. ఆస్ట్రేలియా ప్రధాని చివరిసారిగా కనుపడిన ప్రాంతంలో ఈ షార్క్‌చేప కనుపడిందని భావించి. కల్లోలిత సముద్రం, ఈ షార్క్ చేప కనుపడిందం వారణంగా ఆస్ట్రేలియా ప్రధాని హోల్ట్ జీవించి వుంటారనే ఆశ కనుపడడంలేదు. బహుశా షార్క్‌చేప హోల్ట్‌ను మింగివేసివుండవచ్చునని వూహించబడుతున్నది.

నౌకాదళానికి చెందినవారు, పౌరులలోని గజయీతగాండ్రు సముద్రంలో అన్వేషణ జరపగా, పైనుంచి నౌకాదళం, విమానదళానికి చెందిన హెలికాప్టర్లు ఒడ్డు పొడవునా అన్వేషించినవి. 120 చదరపు మైళ్లు ప్రాంతం ఈ అన్వేషణ జరిగింది.

ప్రధానమంత్రి భార్య శ్రీమతి జూహోల్ట్ ఈ స్థితిని చాల ధైర్యంతో ఎట్టుకొంటున్నారని, ఆమె, ఇతర కుటుంబ సభ్యులు ఈ ప్రాంతాన్ని సందర్శించగలరని రేడియో వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీమతి హోల్ట్‌కు రాత్రి పుత్రసంతు ఇవ్వడం జరిగిందని, ఆమె ప్రశాంతంగా నిద్ర పోయారని శ్రీ హోల్ట్ పత్రికా కార్యదర్శి చెప్పారు.

ఈ దశలో దేశంలో రాజకీయ పరిణామం ఏదీ లేదని పత్రికా కార్యదర్శి చెప్పారు.

విల్సన్ దిగ్భ్రాంతి

లండన్, డిసెంబరు 18 : ఆస్ట్రేలియా ప్రధాని అదృశ్యంపట్ల తాను దిగ్భ్రాంతి చెందానని బ్రిటిష్ ప్రధాని విల్సన్ పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం అందించనున్న సహాయం గురించి కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి అందజేయబడింది. ఎలిజబెత్‌రాణి, ఆమెభర్త ఫిలిప్‌లు ఆస్ట్రేలియా ప్రధానిజాడను గురించి జరిపే అన్వేషణ ఫలితాలు ఎప్పటికప్పుడు తెలుపవలసిందిగా కోరారు.

—:o:—

మైసూరు హోమ్‌మంత్రి రాజీనామా వ్యవహారం

ముఖ్యమంత్రి నిర్ణయం వాయిదా

బెంగుళూరు, డిసెంబరు 18 : మైసూరు అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఎం.వి. రమారావు రాజీనామాపై ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప తమ నిర్ణయాన్ని ఢిల్లీనుంచి తిరిగి వచ్చేవరకూ వాయిదా వేశారు.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యే నిమిత్తము శ్రీ నిజలింగప్ప ఈమధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరివెళ్లారు. తాము ఢిల్లీనుంచి తిరిగివచ్చాక అంతరంగికశాఖామంత్రి రాజీనామా వ్యవహారం పరిశీలించగల మని ఆయన పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

శ్రీ నిజలింగప్ప గురువారమునాడు ఢిల్లీనుంచి తిరిగివస్తారు.

ఈ ఉదయం శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశంలో శ్రీ నిజలింగప్ప, అంతరంగిక శాఖామంత్రి రాజీనామా విషయం తెల్పి, ఆయన అభ్యర్థనను రామ పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ రమారావు పార్టీ సమావేశానికి హాజరయ్యారని, కొన్ని రోజులు సెలవు ఉండవలసిందని ఆయనను రాము కోరామని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ నిజలింగప్ప శ్రీ రమారావుకు విస్న రాసిన ఒక లేఖలో తమ నిర్ణయాన్ని పునః పరిశీలించుకొని, రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా కోరారని, అయితే శ్రీ రమారావు అందుకు ఇష్టపడటంలేదని తెలియవచ్చింది.

శ్రీ రమారావు ఎగువ సభ సభ్యులు. 1962 నుంచి ఆయన నిజలింగప్ప మంత్రివర్గంలో ఉన్నారు. మొదట న్యాయశాఖామంత్రిగాను, ఆ తరువాత అంతరంగికశాఖామంత్రిగాను పనిచేశారు.

ఈ ఏడు మార్చి మాసంలో సార్వత్రిక ఎన్నికల అనంతరము అంతరంగిక, న్యాయశాఖలు రెంటినీకూడా శ్రీ రమారావుకు అప్పగించడం జరిగింది. (యు.ఎన్.ఐ.)

సింహావలోకనం:

షేక్ విడుదల వ్యవహారం

శ్రీ దిలీప్ ముఖర్జీ

ఇకముందు ఏం జరుగుతుందనేది చాలా మటుకు షేక్‌పైనే ఆధారపడి ఉంటుంది. ఒక్క షేక్‌పైనేకాదు పెలో అంశంపైన కూడా ఆధారపడి వుంటుంది. ఈ వ్యవహారంలో కలిసివచ్చిన వైఖరిని అవలంబించాలని జనసంఘం, అకాలీదళ్ మరియు ఇతరవర్గాలవారు పట్టుపడి చేస్తున్నప్పటికీ, 'భారతీయులలో విదేశీయులు, మిత్రవాదులైనవారు ఈ పద్ధతిని తప్పుబట్టినవి ఒకటి. భవిష్యత్తు సంఘటనలు షేక్‌పైనే ఎంతగా ఆధారపడి వున్నాయో మితవాదులు యొక్క ఈ సామర్థ్యం పైనకూడా అంతగా ఆధారపడి వున్నాయి.

షేక్‌ను విడుదల చేయాలన్న సంకల్పానికి సంబంధించిన పరిస్థితులు, ఈ వ్యవహారంలో పని చేస్తున్న రాజకీయ శక్తులను గురించి తెలుసుకునే అవసరాన్ని గుర్తించి తెలుసుకునే అవకాశాన్ని అందిస్తున్నాయి. స్వతంత్ర్యంలో, ఆగస్టులో 240 పైచిలుకు పార్లమెంటు సభ్యులు షేక్‌ను విడుదలైనా వెళ్లాలి లేదాలయినపై నిబంధనలైనా జరిపించాలని కొంతకాలం ఒకజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేరి పంపించారు. ఈ విజ్ఞప్తి పత్రం ఉపయోగకరమైనదే కాని ముఖ్యమైన అంశంకాదు. విజ్ఞప్తి పత్రంపై సంతకాలు పెట్టినవారిలో కొందరి ఉద్దేశాలు అనుమానించుగ్గివిగా ఉన్నట్టు శ్రీమతి గాంధీకి, ఆమె సహచరులకు స్పష్టమైనవుండాలి. షేక్ విడుదలైనవారా అంటే కాంగ్రెసువాదులలోను, జనసంఘంలోను ఉన్న అతివాదులు వ్యవహారంలో ఆయన ప్రభుత్వానికి కలవరపాటును కలిగించవచ్చును. అనుమానించి దగ్గ ఉద్దేశాలు కల ఈ కొందరు (వీరిలో కొంతమంది ఎన్. ఎస్. పి. ప్రముఖులు ఉన్నారు) ప్రభుత్వం ఇటువంటి కలవరపాటుకు లోనుకావాలని ఎదురుచూస్తున్నారుఅనేది స్పష్టమే.

ఇంతకన్నా ముఖ్యమైన అంశం ఒకటి ఉన్నది. కాశ్మీరులోని స్థితులు ప్రమాదకరమైన స్థితికి జరిపికుంటా అరికట్టాలి. ఈ అవసరం స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రములో ఇప్పుడుశాంతి ఉన్నది. అందుకుతగిన కట్టుబాట్లాలు జరిగాయి. ఈస్థితిలో కాశ్మీరు వాయకులలో కెల్లా ప్రముఖుడైన షేక్‌ను తిరిగి కాశ్మీరుకు వెళ్ళనివ్వేంతవరకు కాశ్మీరు రాజకీయ జీవనాన్ని యుద్ధాతికి వేయటం ప్రారంభించారు. ఈ సంగతిని నిర్ణయాలు తీసుకునే అధికారులు తలుచుకోవాలి. ఆయనను విడుదల చేయడం ఎంతఆలస్యమైతే పరిస్థితి అంత సమంగా మారవుతుంది. సాధారణ ప్రజలు, స్థానికులు లేక దగుపాటి చేయబడిన వారు మనస్సాక్షికి అడిగట్టి ప్రమాదం ఎక్కువై పోతుంది.

కాశ్మీరు సమస్యమన స్వంత వ్యవహారం అనే వాదాన్ని మనం అనుసరిస్తున్నాం. అయినప్పటికీ కాశ్మీరు సమస్య (షేక్ నిర్బంధం దీనికి భిన్నంగ ఉన్నది.) ఇతర దేశాలవారిని అందోళన కలిగిస్తుంది. ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఇటీ అంతర్జాతీయ పరిశీలకులు కాశ్మీరులోని పరిస్థితులను గురించి తెలుసుకునే అవకాశాన్ని కల్పించినప్పుడు కాశ్మీరులోని మన స్వంత వాంటిని చక్కబెట్టుకోవాలని గ్రీక్ 'గిన్' అధ్యక్షుడు టిటోకూడా ఆమెకు గుర్తుచేసినట్టు తెలుస్తున్నది. ఈ విమర్శకాన్యాలకి 1965లో ఇరుగు దేశాలమధ్య సాయుధ సంఘర్షణ జరిగింది. ఈ రెండుకారణాలవల్ల పాకిస్తాన్ శాశ్వతంగా తప్పుకావలంటే గురిపెట్టి రిస్తుంది. అది తాష్కెంట్ ప్రకటనలోని భావానికి విరుద్ధమైన పని. తాష్కెంట్ ఒప్పందాన్ని ఆంగ్లేయ సామ్రాజ్యవాదులు ఒప్పుకోనివి పని. తాష్కెంట్ ఒప్పందాన్ని యొక్క ప్రభావాన్ని రంగరించుకోగల స్థితిలో ఉంటుంది.

* * *

షేక్‌ను విడుదల చేయటానికి నిర్ణయం తీసుకోవటంతో ఆయనతో అప్పుడింకా మంతనాలను తిరిగి ప్రారంభించవలసి వస్తుంది. శ్రీ చవ్హాన్, షేక్‌లు తమమధ్య జరిగిన సంప్రదింపులను పునరుద్ధరించవలసి వస్తుంది. కాశ్మీరు భారత అంతర్భాగం అనే వాదాన్ని రష్యా 1955 నుండి అనుసరిస్తూ వస్తోంది. అలాంటి రష్యామనం తాత్కాలికమైన ఏర్పాటుకోసం పాకిస్తాన్ తన ఎటువంటి సంబంధాలను సాగించటంతో 1963తర్వాత సడలించుకోవల్సి వచ్చింది. ఆ సంబంధాలు మళ్లీ పెంపొందించవలసి వస్తుంది. ఈ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. 1965 పెలో ఆయనను కూడా అవసరమే. 1965 పెలో ఆయనను భారతదేశానికి ఇతరుల సమసరించి నిర్బంధంలోనే ఉంచారు. తమరక్షణ నిమిత్తం ఇతరులు త్వరలోనే పోతాయని ఆయనను జాగ్రత్తలోనే ఉండి ఉండవచ్చును. కాని అత్యవసరపరిస్థితి లొంగింపును వాయిదా వేయటంవల్ల అనేక జరుగలేదు. దేశ విభజనను నిరోధించే తాపత్రయాన్ని ఆమోదించేదా అత్యవసర పరిస్థితి లొంగింపును వాయిదా వేశారు. ప్రస్తుతపరిస్థితులు సమూలాలు మరిగేలోగా ఈతపనాన్ని ఆమోదించటం జరుగుతుందని అనుకుంటున్నారు.

షేక్‌ను జాగ్రత్తలోనే విడుదల చేయటంవల్ల ఆయనకు స్థానిక శాసనం ప్రకారం శ్రీనగర్ వెళ్లవలసి ఉంటేనూ. మంచం లేకుండాపోవ్వ ఆయనంలో కనుమరుగుండా కాశ్మీరులోకి ఎక్కడైనా చొరబడవచ్చు. ఆయనకు సమీపంలో షేక్ కాశ్మీరులో ఉండటం శ్రేయస్కరం కాదు. అటువంటి పాపానికి పూనుకోవడం ఎవరికీ యిష్టంలేకపోయింది. ఇప్పుడు ప్రచారోద్యమ తరుణం పూర్తికావటంతో పాత్ర ఆతరుణం ప్రారంభమయ్యే లోపల రాష్ట్రం, షేక్ ఆగమనం యొక్క ప్రభావాన్ని రంగరించుకోగల స్థితిలో ఉంటుంది.

స్వదేశీ, విదేశీ సంబంధమైన అలోచనలన్నీ అటుంచినా షేక్ విడుదల మరొకందుకు గిట్టని అంశాలను పదులుకోవటం అవసరమని ప్రాంతి. అధ్యక్షుడు సంచలంగా ప్రవర్తించటం చూ? ఆశ్చర్యపడక్కరలేదు. భారత్‌లోని రాజకీయ నాయకులు తరచు చేస్తున్నదనే అది. అందుకు ఒక ఉదాహరణ మంగళాడమ్ నిర్మాణం విజయవంతంగా పూర్తి అయినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌కు శ్రీమతి గాంధి పంపిన సందేశం. మంగళాడమ్‌ను గురించి ప్రస్తావించటం ఏదో యాదృచ్ఛికం జరిగిలేదు. విదేశాంగ వ్యాపారంలో త్యాగస్థితిలో ఆలోచన జరినాక ఈ విషయాన్ని ప్రస్తావించటం జరిగింది. కాని జనసంఘ్‌సభ్యులు, కొంతమంది సమాచారులు (డాక్టర్ రాంమనోహర్ లోహియా చాలా దురుసుగా ప్రవర్తించారన్నది స్పష్టమే) కనుక వ్యాఖ్యానాలు చేసినప్పుడు శ్రీమతి గాంధి ఆ సందేశాన్ని దేనికి వ్యతిరేకించారో అర్థంకాకపోవడం కాస్త చెడగొట్టి ప్రయత్నం చేశాను.

* * *

భారత్, పాకిస్తాన్‌లో కనబడుతున్న సూచనలను శ్రద్ధగా పరిశీలిస్తే షేక్‌కు ఉన్న మార్గాలు కాని మార్గాలు అని స్పష్టం అవుతుంది. ఏది ఏమైనా షేక్ తన జీవిత కాలంలోనే కాశ్మీరు సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నించాలని ఆయన స్నేహితులు కొందరు చేస్తున్న విజ్ఞప్తిని ఆయన పట్టించుకుంటారు. రోజులు గడుస్తున్నకొద్దీ ఆయనకు వయస్సు పెరుగుతున్నదేగాని తరగటంలేదు. గడిచే ఆయనకు 62 సంవత్సరాలు నిండాయి.

మరో రెండువర్ల సంవత్సరాలు జైల్లో గడిపాక ఆయన వయస్సు ఎనుపంటిస్థితిలో ఉన్నదో ఎవరికీ సరిగ్గా తెలియదు. ఆయన చక్కగా ఘాటుగా ఆలోచనలు చేయవచ్చును. ఎందుకు దేశం విడ్డవడాలి. శ్రీనగర్ సమీపంలోనే వ్యవహరించటంలో ఆయన అత్యాశలికమైన అవసరం కన్నవైనా వారి లక్ష్యాన్ని అనుసరించే తప్పు చేయరని ఆశిద్దాం.

స్వార్థ ప్రయోజనాలకు షేక్ చేసే ఎత్తులను ఎదుర్కోవటానికి మన రాజకీయ నాయకులకు ఎంతో శక్తి కావాలి. ఈ కష్టాన్ని ఎదుర్కోవటానికి శ్రీమతి గాంధి మనస్సు బాగా సిద్ధమై ఉన్నది. ప్రధాని ఈ విషయాన్ని ఆలోచన సూచించారు. కాని, మిగతా రాజకీయ నాయకుల విషయంలో ఈ ముక్క చెప్పలేం. శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌లాంటి కొందరు ఈ వ్యవహారం ఎలా ఆశించాలో ఉన్నారు. వారిపద్ధతులు ఆచే ఎత్తులకు ఎంతవరకు మద్దతును సమకూరిస్తాయో దానిపై పరిస్థితి చాలావరకు ఆధారపడివుంటుంది. శ్రీ జయప్రకాశ్ కాశ్మీరు, నాగాలాండ్‌లాంటి కల్లోల ప్రాంతాల సమస్యలలో దేశంలోని ప్రజాస్వామ్యవాదులకు చైతన్యం కల్గించటానికి ఆవశ్యకమైన భూమికను నిర్వహించాలి. అప్పుడు ఆయన తన ఇతర వ్యవహారాలను పక్కపెట్టి తిరిగి ఆ భూమికను నిర్వహించవలసిన సమయమవుతుంది. దీనికి తోడు అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌రాజకీయరంగంలో నిరాకరంగా జ్ఞానంలోవ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తించాలి. నిప్పుల ఆయన న్యాయస్థానం ఇంగ్లాండ్‌లో ప్రభుత్వం విడిచిపోయిన భార్యపరి, ప్రజలను లక్ష్యంచేసి ప్రభుత్వమును ప్రజల నిరసించారు, నిందించారు.

(పిఠాపురం) ఆకొండి రామారావు.

"ఆంధ్రప్రదేశ్" సంచికలో దేశపటం

ఆర్యా,

నవంబరు "ఆంధ్రప్రదేశ్" సంచికలో ముఖచిత్రంలో ప్రచురించిన భారతదేశ చిత్రపటం మనదేశ భూభాగములను సరిగా చూపించలేదు. అటులే కేంద్ర ప్రాంతములైన లక్ష (లక్ష) దీవులు, అండమాన్, నికోబార్ దీవులు ప్రచురించలేదు. ప్రభుత్వం ప్రచురించు పత్రికలలోనే భారత సమగ్రతను చిత్రించుటట్లు ఎంత నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శించబడుచున్నదో గమనించిన, అధికారులగలవారికి ప్రభుత్వ ధనంతో తమకు భజనాజ పొగడ్తలు ప్రచురించుకొనడంపట్ల యున్న శ్రద్ధ దేశంపట్ల లేదని స్పష్టమవుతున్నది. ప్రభుత్వం ఇటువంటి తప్పులను చేస్తూయున్న, దాని ప్రభావం తప్పకే సమాజంమీద యుండునని, నాయకులు గుర్తించెదరని ఆశించుచూ, ఇకముందు ఇటువంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోగలరని సూచిస్తున్నాను.

ఎస్.వి. పూర్ణచంద్రరావు, (కార్యదర్శి భారతీయ జనసంఘం, గుంటూరు.)

లేఖలు

చెరుకు-చక్కెర

ఆర్యా,

చెరకు ధర గుంటి రైతులను ప్రోత్సహించినారు. మంచిదే. వ్యవసాయపు ఖర్చుల దృష్ట్యా ఈ ధర చెల్లించుట సబబే అయినను, చెరకుపంటను ప్రోత్సహించినందువల్ల దేశములో సంభవించు అనర్థములను గుర్తించినట్లు తోచదు. పంచదార ఎగుమతి డెబ్బయారక ద్రవ్యం సంపాదించవలెనే నీకైక లక్ష్యం అయినట్లు తోచదు. ఈ విధంగా చెరకుపంటను అధికంచేసి, తిండిగింజల పంటల శాతం బుద్ధిపూర్వకంగా తగ్గించినట్లేయగును. స్వదేశంలో దేశము, పంచదార ధరలు విపరీతంగా పెరిగిపోవుటకే దోహదము చేసిన. పరి, గోధుమవంటి పంటలు తగ్గుటయు, అందువల్ల తిండిగింజల కటకట మరింత హెచ్చిపోవుట, ధరలు రోజుకు రోజు అధికమంటే పోవుచు జరుగుచున్నది. పంచదార ఉత్పత్తి ధరకంటే, చాలా నష్టమునకే ధర తగ్గించుకొని, మన ప్రభుత్వమువారు విదేశములకు పంచదార ఎగుమతిచేస్తున్నారు. ఈ దేశములో పంచదార ధర (వాడుకదారుల్లకు) క్రమంగా పెంచివేసారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కె.జి. 1—50 రు.లు ఉండగా బజారు ధర 3—00 రు. దాటినది. ఈ అనర్థాన్ని తొలగించలేక, పంచదారకైన, కంట్రోలు సడలింపు పూర్తిగా చెయ్యక, సగము సడలింపు చేస్తామన్నారు. ఇందువల్ల దేశంలో బ్లాక్‌మార్కెట్ చెలరేగుతున్నదని ఎవరుగాని ఊహించరాదు. చీకటిబజారుకు ప్రభుత్వం చక్రాంతితం చేసింది అన్నమాట. మన ప్రభుత్వం పంచదార ఎగుమతుల్లో ఎంత విదేశీ ద్రవ్యం సంపాదిస్తున్నదో, విదేశాలనుండి తిండిగింజల దిగుమతుల్లో ఎంత ఖర్చు చేస్తున్నదో ఈ లెక్కలు టివీల్లో పరికిస్తే, వ్యాపారంలో సంభవిస్తున్న అనర్థం బోధపడేది. పలే ప్రభుత్వం ఈ విషయాలు చూడదు చుకోలేదని తోస్తుంది.

ప్రజల కష్టనిష్టురాలు సౌకర్యాలకంటే ప్రభుత్వ విధానాల నిర్వహణే యాకు ముఖ్య లక్ష్యంగా ఉన్నట్లు తోస్తుంది. అయితే, రాజ్యం ప్రజలకోసమా, లేకపోతే ఈ ప్రజలు రాజ్యం కోసమేనా ? అంటే పరస్పరాశ్రయం వల్ల పరస్పరసిరిరాజ్యము, ప్రజలు అనే సిద్ధాంతములో నేడు ప్రజా క్షేమం అంతగా గుర్తించబడినట్లు తోచదు. రాజ్యము అభ్యుదయకరంగా ఉండాలి అంటే, ప్రజలను రాజ్య వ్యవస్థ రక్షించాలి. ప్రజలు సుఖశాంతులతో ఉండగలిగినప్పుడేకదా రాజ్యం వర్ధిల్లేది. కూలు [illegible] ధర్మను విడిచిపోయిన భార్యపరి, ప్రజలను లక్ష్యించని ప్రభుత్వమును ప్రజలు నిరసించెదరు, నిందించెదరు.

(పిఠాపురం) ఆకొండి రామారావు.

"ఆంధ్రప్రదేశ్" సంచికలో దేశపటం

ఆర్యా,

నవంబరు "ఆంధ్రప్రదేశ్" సంచికలో ముఖచిత్రంలో ప్రచురించిన భారతదేశ చిత్రపటం మనదేశ భూభాగములను సరిగా చూపించలేదు. అటులే కేంద్ర ప్రాంతములైన లక్ష (లక్ష) దీవులు, అండమాన్, నికోబార్ దీవులు ప్రచురించలేదు. ప్రభుత్వం ప్రచురించు పత్రికలలోనే భారత సమగ్రతను చిత్రించుటట్లు ఎంత నిర్లక్ష్యపు వైఖరి ప్రదర్శించబడుచున్నదో గమనించిన, అధికారులగలవారికి ప్రభుత్వ ధనంతో తమకు భజనాజ పొగడ్తలు ప్రచురించుకొనడంపట్ల యున్న శ్రద్ధ దేశంపట్ల లేదని స్పష్టమవుతున్నది. ప్రభుత్వం ఇటువంటి తప్పులను చేస్తూయున్న, దాని ప్రభావం తప్పకే సమాజంమీద యుండునని, నాయకులు గుర్తించెదరని ఆశించుచూ, ఇకముందు ఇటువంటి తప్పులు జరుగకుండా చర్యలు తీసుకోగలరని సూచిస్తున్నాను.

ఎస్.వి. పూర్ణచంద్రరావు, (కార్యదర్శి భారతీయ జనసంఘం, గుంటూరు.)

8 వ కాలం తరువాయి)

వ్యవహారాలు స్థిరీకరణగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలు నక్షత్ర బాలకులు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కుంభం

వ్యాపారంలో సిబ్బందితో పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఆదాయం కొంత వ్యయం చేస్తారు. కుటుంబ సౌఖ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలు నక్షత్ర బాలకులు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

కొంచెం శ్రమ కలిగినా, తన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. స్థిరంగా ఆదాయం బాగా ఉంటుంది. మిత్రులతో సంతోషం లభిస్తుంది. బంధువుల విషయాలు తెలుస్తాయి. ప్రయాణాలు నక్షత్ర బాలకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

—మ [illegible] ప్

దినఫలం

సూర్యుని వ్యవహారాలు: డిశంబరు 19 మంగళవారం— మంచిది. 20 బుధవారం— ఉదయం గం 7—19 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 7—32 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

చంద్రుడాలాలు: డిశంబరు 19 మంగళవారం— తిథిమంచిది. నక్షత్రం మంచిది. (సాయంత్రం గం 6—40 వరకు స్థిర యోగం సామాన్యం. తరువాత వర్ధమాన యోగం మంచిది.) 20 బుధవారం—ఉదయం గం 7.19 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం 7—32 వరకు నక్షత్ర మంచిది. (మాతంగయోగం మంచిది.) తరువాత మంచ

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు: నేడు అందచేసిన తి 16—12—67 నాడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన వ్యవసాయ పంటల టోకు ధరలు: క్వింటాలు: అనగా 100 కిలో(గాములు లేదా 220వర సౌనులు: నంచి, బర్బులు, పన్నులు: మినహా (ధరలు రూ.లు, పైసలలో).

1. ధాన్యం— సంగ్రహ్లు 55.00 జి. ఇ. టి—24 55.00 కిచిడి 55.00 యస్.కె.కె 55.00 మొత్త సన్నాల 55.0
మొంగలొకులు: అక్కుళ్లు 46.00 సన్నాలు

2. బియ్యం—సంబర్లు 86.42 జి. ఇ. టి—24 86.42 కిచిడి 86.42 యస్.కె.కె. 86.42 మొత్తసన్నాలు: 86.42
మొల గొలుకులు: అక్కుళ్లు 72.69 సన్నాలు

3. వారు:— 1వ రకం 2వ రకం 3వ రకం.

విజయనగరం	88 41	83.06	77.80
అమదాలవలస	84.00	74.66	70.00
కలకత్తాలో అస్సాం బాటం		103.15	

4. వేరుశనగ:—కాయల. పప్పు: మూవె

విజయవాడ	93.48	143.75	3(3.(0
నంద్యాల	108.00	148.00	298.00
ఆదోని	—	—	—
కడప	105.83	145.83	—
చిత్తూరు	105.00	150.00	325.00
అనంతపురం	110.00	145.83	310.00
విజయనగరం	103.50	154.66	310.00
అమదాలవలస	110.00	157.66	306.66
మచిలీపట్నం	100.00	—	310.00
గుంటూరు	—	—	

5. అరటి: కందులు మినుములు పెసలు తవగిలా

విజయవాడ	150.00	130.00	120.00	200.00
గుంటూరు	145.00	145.00	130.00	—
రాజమండ్రి	125.00	145.00	130.00	—
విజయనగరం	140.00	139.50	128.00	180.00
పార్వతీపురం	132.00	135.00	142.00	—
ఒంగోలు	—	144.00	135.00	—

6. జీడిప్పు: అమెరికన్ ఇండియన్ బర్మా ముక్కలు

మోరి	911.11	—	568.18	772.72
పేటపాలెం	954.54	954.54	545.45	727.27

7. బెల్లం: 1వ రకం 2వ రకం 3వ రకం

అనకాపల్లి	165.50	160.00	—
హిందుపురం	200.00	180.00	150.00
చిత్తూరు	190.00	155.00	141.50
తాడేపల్లిగూడెం	195.00	150.00	150.00
తుని	—	—	—

8. పసుపు:— కొమ్ములు: దుంపలు

దుగ్గిరాల	206.00	—
కడప	216.00	217.00

9. పచ్చిమిర్చి: లావురకం సన్నరకం

విజయవాడ	25.00	35.00
రాజమండ్రి	30.00	—
ఏలూరు	—	40.00

10. నువ్వులు : ఎర్రని నల్లని
తుని — —

11. విజయదుమ:—హిందూపురం చిత్తూరు: తుని

	1వ రకం	2వ రకం		
	390.00	330.00	350.00	—

12. పొగాకు: (ఉత్తరాది) 180.00

13. నిమ్మకాయలు :(1000కి పెద్దవి చిన్నవి

విజయవాడ	40.00	30.00
తెనాలి	22.00	14.00
ఏలూరు	30.00	—
వెల్లూరు	—	—

14. ఉల్లిపాయలు :— బళ్లారి నాటు తిరుపూరు:

తాడేపల్లిగూడెం	35.00	—	30 00
హిందుపురం	35.00	28.00	—
కడప	29.74	—	—

15. బొప్పాయి :—తెల్లని పచ్చని

అనంతపురం	58.50	51.50

16. నెయ్యి:— గుంటూరు 940.00 ఒంగోలు: 930.00

17. మిర్చి:— జి. 2 1వ రకం జి. 2 2వ రకం లావురకం పచ్చని 1వరకం 2వరకం

గుంటూరు	250.00	230.00	—	—		
కడప	—	—	—	—	—	—
తుని	—	—	175.00	—	—	

18. కొబ్బరికాయలు:(1000కి కొత్తవి పాతవి

విజయవాడ	380.00	520.00
రాజమండ్రి	400.00	525.00
పాలకొల్లు	380.00	480.00

19. పత్తి :—ముంగారి పొలం లక్ష్మి కొకినాడసి పి. 216 ఎస్.
ఆదోని(దూది)
ఆదోని (పత్తి)
పామర్రు (పత్తి
గుంటూరు: (పత్తి

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 18 : కె. ఆయ ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చువ్వ జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	200—250
5. కందులు	140—145
6. ఎర్రకందులు (చిన్నవి	130—135
7. పెసలు	110—120
8. మినుములు	127—132
9. శనగలు	—
10. శనగలు	180—185
11. అలసలు	64—65
12. నల్లము	165—185
13. మిర్చి	160—230
14. చింతపండు	250—425
15. ఉల్లిగడ్డ	25—30
16. గోధుమలు	165—175
17. తెల్ల గోధుమలు	—
18. పుక్క గోధుమలు	—
19. శనగపిండి	92—93
20. నువ్వులు	180—215
21. ఆలాతి పలుకు చిన్నది.	116—120
22. ఆలాతిపలుకు పెద్దది	150—160
23. ఆముదాలు	128—130
24. పత్తి గింజలు	60—62
25. బొంబాయి నూనె	29—00
26. పెద్ద కందినూనె	210—225
27. చిన్న కంది నూనె	212—215
28. మినపనూనె	170—176
29. పెసరనూనె	160—168
30. ఆముదం	—
31. నిరిమగదనూనె	—
32. బంతినూనె	—
33. ధనియాలు	110—135
34. ఆలాతికాయ	95—110

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, డిశంబరు 18: నమూనాల ప్రమాణములగా బండయ్య, వెండి బంగారం, పరుకులు, సిటీ యూనిటర్ ఇంటర్, హైదరాబాద్, ఫోన్ నంబరు 43080.

1. వెండి 1 కిలో గాము రు. 490.00
2. వెండి 10 గాములు రు. 5.00

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, డిశంబరు 18:

వెండి కిలో గాం	రు. 524—00
వెండి చిల్లరధర 10 గాములు	రు. 5—30
వెండి లోకల్ సిల్వకి కిలోగ్రాం	రు. 510.00

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము	రు. 16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 163.50

వేరుశనగనూనె

మద్రాసు పట్టణంలోని చిల్లరగా 100కిలో గ్రాములు రు. 306.00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 120—00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు. 330.00

కొబ్బరినూనె

కొబ్బరినూనె	1. 109.50
	2. 109.00
	3. 109.00

వేరుశనగ పిండి

70 కిలోల బస్తా	38.00

రాష్ట్ర వార్తలు

స్వధర్మ ఆచరణపై శక్తి శ్రద్ధలు

శ్రీ శృంగేరీ పీఠాధిపతుల హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 15 : "హైందవులు స్వధర్మాన్ని శ్రద్ధగా ఆచరించాలి. మన పంథులపై విద్యాలం స్థాపించాలి. వేద ప్రమాణమైన మన సంప్రదాయాలను ప్రతి ఒక్కరు అనుసరిస్తే, ఎట్టి బాధలు వుండవు అని శ్రీ శృంగేరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీమఠభినవ విద్యాతీర్థ మహాస్వాములవారు నేడ ఉదయం ఇక్కడ ప్రబోధించారు. శ్రీ శంకరాచార్యులవారు యువ్వాన ఉదయం ఇక్కడ సంకరేశనగర్‌లో శంకరమఠం నమీపంలోగల శ్రీ విద్యాశంకర స్మార్తపాఠశాలను సందర్శించారు.

శ్రీ పంగల రామకృష్ణశాస్త్రి జగద్గురువులకు సంస్కృతంలో స్వాగత విజ్ఞాపనపత్రం సమర్పించారు.

జగద్గురువులు శ్రీ శంకరాచార్యుల వారు భక్తుల నుద్దేశించి ఇలా ప్రబోధించారు : "లోకమంతా సత్యభూతం. మనలోపల గొప్ప మూలపట్ల అనక్తి పెరిగిపోయింది. విదేశీయుల ప్రభావం మన సమాజంపై పెరిగిపోయింది. విదేశీయులకు వాళ్ళు వెడిపోయిన వాళ్ళమతం బాగుందంని కోరుకుంటారు. మనవారు మతం చెడినా స్వార్థప్రయోజనం దెబ్బతినకూడదని భావిస్తారు. ఇక్కడ స్వార్థం పరమార్థంపైన నది. వేదంలో ప్రపంచజీవనం అనేదిలేనేదే, దృఢంగా వున్నది. మన మతంలో అశక్తి ప్రబలిపోయినది. వ్యాపారం చేస్తే డబ్బు వస్తుంది. అందరూ వ్యాపారంచేస్తే ఏమవుతుంది. పేద, పంచె బగున్నాయి. పురుషులు చీరకట్టుకుంటూరా ? ఎవరి ధర్మం వారు అనుసరించాలి. బ్రాహ్మణులు లేకుండా బ్రాహ్మణులమనే విషయం విస్మరిస్తున్నారు. వర్ణం గురించి భావనవస్తేనేగాని తమధర్మం గురించి గుర్తించలేరు. వర్ణాధిక్యత ప్రసక్తికాదు. వర్ణధర్మము ఆచరించాలి.

"బ్రాహ్మణులకు భిక్షాటం నిషేధం. ఈలోజున అలా చేస్తే పరిస్థితులు లేవు. ఆత్మవిశ్వాసం ప్రతివారిలోను అగ్గిపోయినది. ఆధ్యాత్మిక ప్రబోధం, ప్రచారం బాగా జరగాలి. విశ్వధర్మములను అనుష్ఠించాలి. సంధ్యవందనముచేసే పండితులు దుర్భలమవుతున్నారు. అధ్యయనం, బోధన వున్నాయి. ఆచరణలేదు. ఈశ్వరారాధన మన కర్తవ్యం. ధనికవర్గం ఎన్నో పెద్ద పనులు చేస్తున్నది. వారు శాస్త్రాలను అధ్యయనం చేసినవారిని కూడా చూచి ధర్మాచరణకు కొంత పూనుకోవాలి. శ్రద్ధకలవారిని ఎన్నికచేసి వారిచే ధర్మప్రబోధం చేయించాలి. శాస్త్రసమర్థకులను కోవాలి. అనుష్ఠానంవల్ల సంస్థ బాగుపడుతుంది. వేదాలు మనకు ప్రమాణం. ఈశ్వరునిపై విశ్వాసం వృద్ధిచేయాలి. వేదాధ్యయనం చేయండి. పరనిందనకిరాదు. అన్ని ధర్మములు శ్రేష్ఠములు. ఓపాయములు పవిత్రతను కాపాడాలి. మన మనస్సును మనం పరిష్కరించుకోవాలి. లౌకికులు, శ్రోత్రియులు అనే భేదం లేకుండా ఉద్ధరన జరగాలి. మన ధర్మాన్ని ప్రచారం చేయాలి. ఇతరులను ఖండించకూడదు అని శ్రీ శంకరాచార్యులవారు హితోపదేశం చేశారు.

అఖిల భారత శంకర సేవాసమితి స్థానిక శాఖ కార్యదర్శి శ్రీ గనపవరపు సాంబమూర్తి మహా స్వాములవారిని అన్నారు : "ప్రజలందరిలోనికి జగద్గురువులు సంచారం చేస్తున్నారు. ప్రజలు స్వధర్మాన్ని మరచిపోయినారు. వేదము, శాస్త్రము మనకు ప్రధానమైనవి. ధర్మస్థితికి కారకులెవ్వరో గ్రహించాలి. పండితులే సూత్రధారులు. వేదమున్నందు, శాస్త్రములుండు ఆసక్తి కలిగివుండాలి. ధర్మం చెడిపోతున్నది. ఏమి చేయాలనే విషయంపై జగద్గురువులు సర్దుష్టమైన ఆజ్ఞలను యివ్వాలని, జగద్గురువులు ప్రతి ఏటా ఒకనెల గుంటూరులో వుండాలని శ్రీ సాంబమూర్తి విన్నవించారు. శ్రీ పంగల రామకృష్ణశాస్త్రి వందన సమర్పణ చేశారు.

గుంటూరులో సమూహ భద్రతా సమితి

గుంటూరు, డిసెంబర్ 16 : స్థానిక హిందూ కళాశాలలోని ఏకాదంపత్యుపంతులు హాలులో కళాశాల అధికారులు మొన్న పాయుంత్రం 'సమూహ భద్రతా సమితి ఏర్పాటు చేశారు. 'జనాభా పెరుగుదల ప్రపంచశాంతికి ప్రమాదం, అది అంతంకావాలి' అని అభిగింది. శ్రీ పి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు బహుజ్ఞ సమితి సభ్యప్రతినిధిగా అధ్యక్షుడుగా వ్యవహరించారు.

కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు ఎన్నికప్రముఖులు విశిష్ట జేశాల ప్రతినిధులుగా వ్యవహరించారు.

ఎరువుల వ్యాపారులకు పరపతి సౌకర్యాలు

విజయవాడ సభలో అభ్యర్థన

విజయవాడ, డిశంబరు 17: ఆంధ్రప్రదేశ్ ఎరువుల మిశ్రమ సంస్థల, వ్యాపారుల సమావేశం నేడిక్కడ రైతుసమ్మేళన్ హాలులో శ్రీ వేగిరెడ్డి బాలిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

"రోకు వ్యాపారస్థులు చిల్లర వ్యాపారస్థులుగా కూడా వ్యవహరించడానికి ప్రభుత్వం అనుమతించాలని, ఎరువుల మిశ్రమ సంస్థలు రోకు వ్యాపారస్థులు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతంలోనైనా ఏ రకం ఎరువునైనా ఒకే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ క్రింద విక్రయించుకొనడానికి అనుమతించాలని కోరుతూ సభ తీర్మానించారు.

వ్యాపారు పరిమితిపై రోకు వర్తకులు' మిశ్రమ సంస్థలు ఎరువులను నష్టంలు చేయడానికి బుణ సౌకర్యాలను కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సభాధ్యక్షులు శ్రీ బాలిరెడ్డి ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి ఎరువుల కోటా పెంచవలసిన అవసరం ఎంతైనా కలదు. సహకార సంఘాలు కూడా ఎరువుల పంపిణీ విషయములో ప్రైవేటు వ్యాపారస్థులతో పోటీపడగలైనలకు సకాలంలో ఎరువులు సమకూర్చి చేయాలి.

భూసార పరిశోధన కేంద్రాలు తాలూకా కొకటి ఏర్పాటు కావాలి. భూసారాన్నిబట్టి ఏ నేలకు ఎటువంటి ఎరువులు వాడవలయునో యెప్పటికపు ఎటువంటి సమస్యతోలో ఎరువులు అవసరమో రైతులకు చెప్పగలిగిన పరిశోధన సంస్థలు నెలకొల్పబడాలి. శాస్త్రీయ దృక్పథంలో వ్యవసాయాన్ని సాగించవలసి ఫలితాలు లభ్యంకావు. ఈ పరిశోధన కేంద్రాలను ఎరువుల వ్యాపారస్థులు కూడా నడుపవలసిన అవసరం కలదు. రైతులకు ఈ సమతి కల్పించవలసిన బాధ్యతను ఎరువుల పరిశ్రమదారులు వ్యాపారస్థులు వహించుట న్యాయం.

ఎరువుల చిన్న పాకెట్లను లు "క్రిస్టిల్ సర్టిఫికేట్ వలన పడుచున్న యిబ్బందులను తొలగించి సంవత్సరమునకు బిలాఫా లైసెన్స్ యిచ్చు పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఎరువుల మిశ్రమ సంస్థలు పోలుసేలో వ్యాపారస్థులు చిల్లర వర్తకులు ప్రభుత్వానికి చెల్లించే రుసుము ఒకే తాపా ఒకేచోట చెల్లించేవిధంగా జరిగాలి. ఒకే క్రిస్టిల్ సర్టిఫికేట్‌తో వ్యాపారంచేసుకొనే సదుపాయం కలిగించాలి. యితర రకములయిన ఎరువుల క్రిస్టిల్ సర్టిఫికెట్స్ లైసెన్సులో జతపరచవలసిన అగత్యం తీర్చడినట్లే సదరు లైసెన్సులోనే వేరే రుసుము లేకుండా జతపరచాలి.

యిలా సంస్థను రైతు సేవాసంస్థగా రూపొందించి దేశములో ఏర్పడిన ఆహారలోటు తగ్గించుటకు ప్రయత్నించిన నాడే సంస్థకు గౌరవ ప్రతిష్ఠలు లభించగలవు. ఈ లక్ష్య సిద్ధికై ఈ సంస్థలోని ప్రతి సభ్యుడు దీక్షతో కృషి చేయగలడని ఆశిస్తున్నాను.

చిన గొలపాలెం హత్యానేరం

నిందితులను విడుదలచేస్తూ సెషన్స్ జడ్జి తీర్పు

ఒంగోలు, డిసెంబర్ 15 : బొప్పుదేవర వీరనాగ వెంకట నరసింహారావునాయుడుపై, బొప్పుదేవర వీరరాఘవరావునాయుడు పై చేయబడిన హత్యారోపణ రద్దుచేస్తూ ఆరోపణలు అనుమానానికి తావులేని విధంగా ఋజువు కాలేదని తీర్పు చెబుతూ కృష్ణాజిల్లా అదనపు సెషన్స్ జడ్జి శ్రీ సి. రంగనాయకులు వారిని విడుదలచేశారు.

ప్రాసిక్యూషన్ కథనం : నిందితులు, మరో 20 మందితోపాటుగా జనాన్ని కూడగట్టుకుని 1963 మే నెల 3వ తేదీన చినగొల్లపాలెం పరభూములపై తమ హక్కును అమలు జరుపుకునేందుకు ఆ భూమిలో చట్టవిరుద్ధమైన సమావేశం జరిపారు. నిందితులలో ఒకరివద్ద తుపాకి, మరొకరివద్ద రివాల్వరు ఉన్నాయి. నేతల పీటరు అనే దావీదును మొదటి ముద్దాయి తుపాకితో కాల్చాడు. తల్పరి గంగా అతడు ఆతర్వాత మరణించాడు. రెండవ ముద్దాయి కాల్పులు జరిపి, కమాని శ్రీరాములు అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచాడు.

నేరారోపకుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి.యస్. ప్రకాశరావు, నిందితుల తరపున ప్రముఖులు పి. లింగయ్య చౌదరి, టి. సదాశివరావు, వై. సుబ్బారావు, వై. రాధాకృష్ణయ్య వాదించారు. (స్వ.ని.)

పొట్టి శ్రీరాములవర్ధంతి: విజయవాడలో అన్నదానం

విజయవాడ, డిసెంబర్ 16 : నిన్న ఇక్కడ శ్రీ భగతసింగ్ సేవాదళం ఆధ్వర్యాన ప్రకాశంపేట శ్రీ పొట్టి శ్రీరాముల 15వ వర్ధంతి ఉత్సవాలు ఈ రోజు ఉదయం బీదలకు అన్నదానంలో సమాప్తమైంది. ఎలాంటి బీదలకు అన్నదానం జరిగింది.

నిన్నరాత్రి జరిగిన కార్యక్రమంలో మాస్టర్ రాజశేఖర్ సమాధిపత్రములో మిమిక్రీ చేశారు. శ్రీ ఎం. బాల్యప్రసాద్ బాలికుగీతాలు గానం చేశారు. సంగీతవిద్వాన్ కమనూరి శంకర రావు కార్యక్రమం సమాప్తి. ఎం. విద్యుల్లత, కమనూరి సుధాకరరావు, శ్రీ కమలయ్యవార్, శ్రీ ఆంజోసి, శ్రీ రెహమాన్ లతితసంగీతం గానంచేశారు.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభలో డా. మోటూరి సత్యనారాయణ ప్రసంగించారు. సేవాదళ్ అధ్యక్షులు శ్రీ నూకల రామారావు వందనసమర్పణచేశారు.

ఆంధ్ర బి ఇడి. ఫలితాలు

అక్టోబర్‌లో జరిగిన బి. ఇడి. పరీక్షలో ఈ దిగువ రిజిస్టర్ నెంబర్లగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పార్ట్ I (రిటెన్)

ఫస్ట్‌క్లాస్ : లేరు.

సెకండ్‌క్లాస్ : 8 22 42 87 98 110 11 12 14 16 19 20 27 32 33 35 37 40 41 42 43 47 51 52 58 61 62 63 67 70 73 74 78 79 85 87 91 216 40 42 44 65 80 83

థర్డ్‌క్లాస్ : 2 4 5 6 7 9 10 12 13 14 15 17 18 19 21 23 24 25 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 44 45 46 48 49 51 52 53 54 55 57 58 59 60 61 62 64 65 66 68 69 70 71 72 73 75 77 78 79 80 81 82 83 84 85 86 89 90 91 93 94 95 97 99 100 01 02 03 04 05 06 07 13 15 17 18 21 22 23 24 25 26 28 29 30 34 36 38 39 44 45 46 48 49 50 53 54 55 56 57 59 60 64 65 66 68 69 71 72 75 76 77 80 81 82 86 88 89 90 92 93 95 96 99 99—ఎ 200 01 02 04 05 06 07 08 09 10 12 15 17 18 19 20 21 23 24 25 27 29 30 31 32 33 35 41 43 45 46 47 48 49 50 52 53 54 55 56 57 58 60 61 62 63 64 66 67 68 70 71 73 74 75 76 77 78 79 81 82 84 85 86 87 88 89 91 92 93 95 96 97 302 03 04 05 06 07 08 09 11 12

ఈ దిగువ నెంబర్లు తర్వాత ప్రకటించబడును : 11 131 301 10

ఫస్ట్‌కాస్ పార్ట్ II ప్రాక్టికల్స్

ఫస్ట్‌క్లాస్ : లేరు.

సెకండ్‌క్లాస్ : 110 11 13 14 15 16 20 22 25 27 28 32 34 35 37 38 39 40 41 42 43 44 45 47 48 51 52 53 56 57 58 61 62 63 65 66 67 70 71 72 73 74 75 77 79 80 83 84 85 87 88 89 90 91 92 93

థర్డ్‌క్లాస్ : 74 112 17 18 19 21 23 24 26 29 30 31 36 46 49 50 54 55 59 64 68 69 76 78 81 86

ఈ దిగువ నెంబర్లు తర్వాత ప్రకటించబడును : 133 60 82

—:o:—

గౌహతి, డిసెంబర్ 18 : హోజీ దేవ మంత్రి శ్రీ బి. సి. భగవతి అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయినా కూడా లోకసభ సభ్యునిగా వుండడానికి అనుమతించాలని కోరుతున్నారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్ ఇంజన్. బోగీల జప్తు!

హైదరాబాద్, డిసెంబర్ 16 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి సీతా సెంట్రల్ రైల్వే బదరలు మేనేజరు దాఖలు చేసిన లెటర్సు పేటెంట్ అప్పీలును త్రోసివేస్తూ, బర్రరపు అయిన రైల్వే ఉద్యోగిని ప్రకారము టి.టి. ఎక్స్‌ప్రెస్ ఇంజన్ బోగీల జప్తు అయిలను నిలుపుదల చేయాలని అభ్యర్థనను నిరాకరించారు.

బర్రరపు ఉద్యోగి రైల్వేలలో ఉద్యోగిగా పనిచేస్తూ ఉద్యోగ సంబంధాలు చట్టబద్ధంగా ఉల్లంఘించినందు. అయిలు చట్టం ప్రకారము ఇంజన్ బోగీలను జప్తు చేయాలని కోరాడు. బర్రరపు ఉత్తరువులు చెల్లనివి కోర్టు తీర్పు ఇచ్చింది.

దరఖాస్తు రైల్వేలు 1967 జులై 10న హైకోర్టులో అప్పీలు దాఖలుచేశారు. న్యాయమూర్తి శ్రీ కుమారయ్య దానిని అంగీకరించారు.

గురువారమునాడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. జగన్మోహనరెడ్డి, న్యా. శ్రీ కుప్పుస్వామి లతో కూడిన డివిజన్ బెంచి అడ్మిషన్ దశలోనే అప్పీలును త్రోసివేసి, అయిలు నిలుపు చేయాలనే విజ్ఞప్తిని కొట్టివేశారు.

'జాగరూకత అవసరం'

హిందీవాదులకు జయప్రకాశ్ హెచ్చరిక

ధర్మపురి, డిశంబర్ 18 : హిందీ భాషా వాదులు చాలా జాగరూకతతో మసలేటి అవసరమున్నదని త్వరపడి ఎలాంటి చర్యలు తీసుకోరాదని హిందీ ప్రచార సభ పేరిట దౌర్జన్యకాండకు పాల్పడకూడదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

హిందీతర ప్రాంతాల నాయకులతో ముఖ్యంగా డి.ఎం.కె. నాయకులతో పరస్పర అవగాహనను సాధించడంద్వారానే హిందీ ప్రచారాన్ని సాధించాలనని ఆయన యు.ఎ.ఐ. పత్రికా విలేకరులతో అన్నారు.

కొన్ని ప్రాంతాలలో దౌర్జన్య చర్యలకు దారితీసిన "కోరీలాలు" పూర్వ కార్యక్రమం, జనసంఘం అనుచరులు చేబట్టిన తప్పు విధానమనిఆయన విమర్శించారు.

బీహార్ లోని ఫ్రంట్ ప్రభుత్వాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ ఫ్రంట్‌లోనివివిధపక్షాల మధ్య జరుగుతున్న కీచులాటలను బట్టి చూస్తే ఫ్రంట్ మంత్రివర్గం పేకమేడల్లా కూలిపోగలదని నే నను కోవడం లేదని అన్నారు.

రాజ్ నారాయణ్ విమర్శ

వారణాసి, డిసెంబర్ 17 : లోకసభ ఆమోదించిన రూపంలోగల అధికార భాషా సవర బిల్లు దేశసమైక్యతకు భంగం కలిగిస్తుందని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజనారాయణ్ నేడు అభిప్రాయపడ్డారు.

దేశంలో ఇంగ్లీషుకు శాశ్వతంగా ఉంచాలనే ఎత్తుగడలో అధికారంలోగల కాంగ్రెస్ పార్టీ తన వర్గ గైకొన్నదని ఆయన విమర్శించారు.

అవసరమైతే బిల్లుకు వ్యతిరేకంగా తాము విరాహరదీక్ష ప్రారంభించగలమని కూడా ఆయన అన్నారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 16: పట్టణపరిషత్తులలో బాయింట్ సెక్రటరీ శ్రీ వి. పి. గంగోపాధ్యాయుడు, ఆ శాఖలో కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ అదనపు బాధ్యతను శ్రీ ఎ. కృష్ణస్వామి నుంచి తప్పించారు.

పురావస్తుశాఖ డైరెక్టరు (శ్రీ ఎ. ఎ. కె. బావా విద్యాశాఖలో డిప్యూటీ సెక్రటరీగా శ్రీ టి. లక్ష్మీరెడ్డి స్థానానే నియమితులయ్యారు. పురావస్తుశాఖ డైరెక్టరు పదవిని కూడా నిర్వహిస్తారు.

డాక్టర్ రాంజేవిపా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హోదాలోపాటు పరిశ్రమల శాఖలో డిప్యూటీ సెక్రటరీగా కూడా నియమితులైనారు.

శ్రీ ఎం. వి. రాజగోపాల్ సమాచారశాఖ జాయింటు సెక్రటరీని డిస్ట్రిక్టు గెజిటర్స్ స్టేట్‌ఎడిటర్‌గా శ్రీ బి. పాల్. శివశంకర్ నారాయణస్థానానే వెంటనే నియమించారు.

శ్రీ జి. డి. కురేష్, చీఫ్ ఎలక్టరల్ ఆఫీసరును హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్‌స్టాఫ్ కాలేజిలో ట్రయినింగ్‌కు పంపారు.

శ్రీ కే. ఎ. అబ్బాస్ సాధారణ పరిపాలనా శాఖలో జాయింటు సెక్రటరీగా వున్నవారిని ఆ పదవిని రద్దుచేసినందున, హోంశాఖలో డిప్యూటీ సెక్రటరీగా నియమించారు.

శ్రీ సయ్యద్ సికందర్ అహ్మద్ వ్యవసాయశాఖ జాయింటు సెక్రటరీ, ఆ పదవి రద్దు అయినందున హైదరాబాద్‌లో తూనికలు-కొలతలు కంట్రోలర్‌గా శ్రీ టి. పద్మనాభస్థానానే నియమించారు.

శ్రీ పి. జయరామరెడ్డి, హోంశాఖలో డిప్యూటీ సెక్రటరీని, రెవిన్యూశాఖలో అసిస్టెంటు సెక్రటరీగా శ్రీ బి. రామమోహన స్థానంలో నియమించారు.

కేరళ యస్. యస్. పి. చిత్తశుద్ధి

రాష్ట్రమంత్రి ప్రకటన

త్రిచూర్, డిశంబరు 17 : కేరళలోని రాజకీయ పక్షాలలో సంయుక్త సోషలిస్టు పార్టీ బలమైనదని అలుపెరుగని పార్టీ ఆశయాలను నిబద్ధతను అమలుచేయుటలో చిత్తశుద్ధిగా పనిచేస్తుందని కేరళ సహకార మంత్రి శ్రీ పి.ఆర్. కురుప్ నేటి రాత్రి సెల్విన్నారు.

కేరళ సంయుక్త సోషలిస్టుపార్టీ మూడు రోజుల రాష్ట్ర సమావేశంలో ప్రసంగిస్తూ ప్రేక్షకులకు తెలిపారు. సమావేశానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగిస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వం కూలదోయు టానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

రావు (సెలవు మీద వెళ్ళారు) స్థానే నియమించారు.

వాణిజ్యశాఖ కార్యదర్శి పదవి రద్దయి నందున శ్రీ వి. పి. నిస్సాను వాణిజ్యం—పరిశ్రమలు అభివృద్ధిశాఖ డైరెక్టరుగాను, ఆంధ్రప్రదేశ్ గనుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గాను (శ్రీ బాబర్‌ఆలీఖాన్) నియమించారు.

శ్రీ జి. పాపారావు నర్సాపూర్ ప్రాజెక్టు ఆఫీసరు, శ్రీ ఎం. పద్మనాభరావుకు ఆ పదవిని యిచ్చి, విజయవాడలో ఆంధ్ర మత్స్య పారిశ్రామికుల కేంద్ర సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టరు పదవిని శ్రీ ఎ. వెంకట నారాయణ నుంచి స్వీకరిస్తారు.

శ్రీ టి. మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ అధికారిని (సెలవుమీద వున్నారు) అమలాపురంలో జిల్లా వ్యవసాయాధికారి (వ్యవసాయం)గా ట్రాన్స్‌ఫర్ చేశారు.

శ్రీ ఎ. ఎస్. ఎ. కె. శర్మ, డిప్యూటీ కలెక్టరు, సెలవు నుంచి రాగానే నాయుడుపేట (నెల్లూరు జిల్లా)లో డొంగరవాణా విలోధానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించబడ్డారు.

శ్రీ సాదిఖుస్సేన్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టరు, మహబూబ్‌నగర్‌లో శిక్షణ పూర్తి కాగానే, రాజంపేటలో ఎల్. డి. ఒ.గా శ్రీ సి. ఎస్. రంగాచారిస్థానే నియమితులైనారు. శ్రీ రంగాచారిని విజయవాడ జిల్లా ధాన్యసేకరణ స్పెషలు ఆఫీసరుగా నియమించారు.

సైన్సు కోర్సులకు హెచ్చుగా రద్దీ: బుల్లయ్య వివరణ

కర్నూలు, డిశంబరు 17—వృత్తికళాశాలల్లో ప్రవేశంకోసం సైన్సు కోర్సులకు మరీ హెచ్చుగా వస్తున్నారని, ముఖ్యంగా ప్రీ—యూనివర్సిటీ దశలో ఇది కానవస్తున్నదని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బుల్లయ్య పేర్కొన్నారు.

నిన్న కాశిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ స్త్రీల కళాశాల ఆవరణలో జరిగిన 10వ 'కాలేజ్ డే సభలో ఆయన ప్రసంగిస్తూ అందరికీ వృత్తికళాశాలల్లో స్థానాలు లభించవు కాబట్టి వారామందివిద్యార్థులలోఆశాభంగంకలుగుతున్నదన్నారు.

మన దేశం

సమర్థులైన మేనేజర్ల తయారీపై శ్రద్ధముఖ్యం

పారిశ్రామిక వేత్తలకు ఉప ప్రధాని హితవు

బొంబాయి, డిసెంబరు 17 :

సమర్థవంతమైన నిర్వహణ అనేది నిరంతరాయంగా ఎదుర్కొవలసివచ్చే సమస్యఅనీ, దానినిగూర్చి ఎప్పుడో ఒకసారి ఆలోచించి శాశ్వతమైన పరిష్కారం కనుగొనే వీలుఉండదనీ ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ఇక్కడ అన్నారు.

"నిర్వహణ సమస్యపై మనం శ్రద్ధచూపక పోవడంవల్లనే ఈనాటి ప్రపంచంలో సవ స్యలు రానురాను మరింత జటిలమవుతున్నాయి. నిర్వహణ సమర్థవంతంగా ఉంటే అతి క్లిష్టమైన సమస్యలుసైతం తేలికగా పరిష్కారం అవుతాయి. అది సమర్థవంతంగా ఉండక పోతే, చిన్నసమస్యలు కూడా జటిలం అవుతాయి. సమర్థవంతమైన నిర్వహణకు, సమర్థత లోపించిన నిర్వహణకు మధ్య ఉన్న తేడా ఇదే" అని కూడా ఆయన అన్నారు.

పరిపాలనా సిబ్బంది కళాశాల (పశ్చిమ మండలం) దశమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన ఒక సమావేశంలో "మన ఆర్థిక చిక్కులకు సమర్థవంతమైన నిర్వహణ ఒక పరిష్కారం" అన్న విషయమై ప్రసంగిస్తూ, ఉపప్రధానమంత్రి ఈ భావాలు వ్యక్తం చేశారు.

నిర్వాహకులకు శిక్షణ గరపవలసిన ఆవశ్యకత దేశంలో గుర్తించబడినందుకు ఆయన హర్షం వెల్లడిస్తూ, మన ఆర్థిక వ్యవస్థ కేకాక, మానవుని సమస్యలన్నిటికి కూడా సమర్థవంతమైన నిర్వహణ తగిన పరిష్కారమార్గ మన్నారు. "గతంలో పరిస్థితుల ప్రభావంచేత మనం సమర్థతను కోల్పోయామనీ, ఆ కారణం చేత మనం దేశంలో ఈ సమస్యపై తగినంత శ్రద్ధచూపడం జరుగలేదనీ అన్నారు.

"శిక్షణ వినియోగానికి వీలుగా మనకు సంక్రమించిన వనరులు బహు పరిమితమైనవి కావడమే" ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక చిక్కులకు కారణమని శ్రీ దేశాయ్ చెప్పారు.

"ఈ ఆర్థిక చిక్కులలో కొన్ని మనం కల్పించుకున్నవే అయినా, అన్నీ మనం సృష్టించుకున్నవికావు. దేశాన్ని పీడిస్తున్న దుర్భర దారిద్ర్యంతో వీటికి సంబంధం ఉన్నది. విదేశీయుల పాలనలో ఏర్పడిన కొన్ని పరిస్థితులు మనశక్తియుక్తులను దెబ్బతీశాయి" అని కూడా ఆయన అన్నారు.

విదేశీయుల పాలనలో, దేశప్రజలికం చొరవ తీసుకుని పనిచేయగలశక్తిని కోల్పోయారనీ, చొరవలేనప్పుడు మానవులలో స్తబ్దత ఏర్పడి, పనిచేయగలశక్తి సన్నగిల్లుతుందనీ శ్రీ దేశాయ్ చెప్పారు.

ఉన్నతుండిలం దేశాలలో, ఉన్నతగత మూలంగా ప్రజలు కష్టపడి పనిచేయ వలసన్న అభిప్రాయం తప్పని శ్రీ దేశాయ్ అన్నారు.

భారతదేశానికి సంబంధించినంతవరకు ఇది వీరపాటని నేను అనుకుంటున్నాను. భారతదేశంలో ఈనాడు చాలామంది జనం, పాశ్చాత్య దేశాలలో వారికంటే ఎక్కువగా కష్టపడి పని చేస్తున్నారు. పనిచేసే శక్తిని ఇచ్చేది వాతావరణంకాదు. అదిస్థిరసంకల్పానికి సంబంధించిన సమస్య. తమ్రేమకు లోగిన ప్రతిఫలం లభించినప్పుడు ప్రజలలో చొరవ నశించిపోతుంది. అని ఉపప్రధానమంత్రి పేర్కొంటారు.

ఈదేశంలో, మరే దేశంలోనూ లేనంత మేధాసంపద ఉన్నదనీ, అయితే, అది పనిచేసే స్థితిలో లేదనీ, అందువల్లనే అది సమస్తంగా వినియోగంలోకి రావడం లేదనీ శ్రీ దేశాయ్ తెలియజేశారు. మంచి, చెడ్డలను నిర్ణయించుకునే విచక్షణాశక్తి లేనప్పుడు జీవనం తెలివితేటలవల్ల ప్రయోజనం లేదన్నారు.

నిర్వాహకులకు శిక్షణగరపవలసిన ఆవశ్యకత గుర్తించబడుటలోనూ, ఉప ప్రధాన మంత్రి హర్షం వ్యక్తంచేస్తూ, ఇటీవలకాలం వరకు ప్రభుత్వంలోగాని, పరిశ్రమలలో గాని పనులలో గాని దానియొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించ వేసుకొనలేదని తెల్పారు.

కనీస ఖర్చుతో, అతిస్వల్పకాలంలో, ఎవరికి వారి కలిగించుకుండా గరిష్ఠ ప్రయోజనాన్ని సాధించగలగడమే నిర్వహణా సామర్థ్యమని ఆయన నిర్వచించారు.

సమర్థతను కోల్పోయిన సమాజంలో ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలు కొంతవరకు అదర్శప్రాయం కావాలని శ్రీ దేశాయ్ తెల్పారు. ఆధునిక కాలంలో ప్రభుత్వ కార్యకలాపాలు సామాజిక జీవనంలోని అన్ని రంగాలలోనూ విస్తరించి ఉంటున్నాయనీ, సమాజం తనకు తనే క్రమబద్ధంగా పని సాగించుకోగలిగే శక్తిని పెంపొందేవరకు దీని అవసరమనీ కూడా ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ అర్ ఎం.పటేల్ ప్రసంగిస్తూ, పరిశ్రమలు అభివృద్ధిచెందుతున్న ప్రస్తుత తరుణంలో సమర్థ శ్రామిక నైపుణ్యం అనేది అన్ని స్థాయిలలోనూ చేసుకోవలసినదనీ, స్వయంప్రతిపత్తి అవసరమైన విధ్యాలు తీసుకుంటే పేదవాళ్ల సహకారం అవసరమనీ, అప్పుడే ఇవి సర్వ ప్రణాళికలు సాధించి ఫలితాలు సాధించగలవనీ నిర్వాహకులు ఈరణంచేసిన మేనేజర్లనుతయారుచేయవలసిన సమస్య ఎదుర్కొంటున్నదనీ, సమర్థులైన మేనేజర్లు [illegible] ముడిసరుకులు, పెట్రోలజట్ [illegible] వనరులను సద్వినియోగపరచడం తోడ పనికాలపు పూపాదించడానికి వీలు ఉండదనీ వివరించారు.

బరోడా బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. పోట్టీ కూడా ప్రసంగించారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఎ. సి. సేఠ్ అంతకు ముందు సభికులకు స్వాగతం చెప్పారు.

(యు. ఎస్. ఐ.)



గుంటూరులో శని, ఆదివారాలలో జరిగిన రాష్ట్ర లఘుపరిశ్రమల సమావేశ దృశ్యం. మధ్యలో కూర్చునివున్నవారు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు.

కేంద్ర మంత్రుల నీరు, విద్యుత్ నెలసరి ఖర్చు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: కేంద్ర మంత్రులు [illegible] మంత్రుల నెలసరి విద్యుత్, నీటి ఖర్చు 200 రూపాయలకు మించిపోతున్నట్లు అధికార లెక్కల వలన తెలిసింది.

పై జాబితాలో ప్రధాని చేరలేదు. కొంతమంది మంత్రులు ప్రభుత్వ భవనాలలో నివసించటం లేదు కాబట్టి వారి పేర్లు ఈ జాబితాలో లేవు.

దేశ వ్యవహారాల మంత్రికి అందరికంటే హెచ్చుగా నీరు, విద్యుత్‌లకు ఖర్చులవుతోంది. వీటికి ఆయన నెలసరి ఖర్చు 550 రూపాయలు. నెలకు 500 రూపాయలకు కొంచెం తక్కువగా ఖర్చుపెడుతున్న శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌కు ద్వితీయస్థానం లభించింది. వీటికి 400, 500 రూపాయల ఖర్చు పెట్టే మంత్రులలో శ్రీయుతులు దినేష్ సింగ్, శ్రీ రఘురామయ్య, శ్రీ చంద్రశేఖర్‌లు వున్నారు. శ్రీ అశోకసేనులా ఖర్చు సరాసరి 75 రూపాయలు మాత్రమే.

1952 మంత్రుల జీతం భత్యం చట్టం ప్రకారం నీరు, విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తారు. అయితే నెలకు 200 రూపాయలకు మించి వీటిపై ఖర్చు చేయరాదనీ, యింతకు మించి స్వయంగా చెల్లించాలనీ మంత్రులు స్వచ్ఛందంగా నిర్ణయించుకొన్నారు.

——:o:——

ప్రభుత్వ రంగం సంపల విస్తరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : దేశంలో ప్రభుత్వరంగంలోని సంస్థలు ప్రయివేటు రంగంలోనినంస్థలకంటే పరిమాణంలో విస్తృతంగా పెరుగుతున్నవని, కాని వాటివల్ల లభించే లాభాలమాత్రం అంత సంతృప్తికరంగా లేవని, ఆర్థిక, పరిశోధన సంస్థ ఇటీవల విరచించిన పరిశోధనలవల్ల తెలుస్తున్నది.

వికర ఆస్తులపై లాభాలనుబట్టి లెక్కగట్టిన మొదటి సంస్థలలో ప్రభుత్వరంగానికి చెందిన సంస్థ ఒక్కటికూడా లేదు.

ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ 1964లో 17వ స్థానంలో ఉండగా 1965లో నాల్గవ స్థానాన్ని పొందగలిగింది. ఇది ఇంకా సత్వరంగా వృద్ధిచెంది ప్రయివేటురంగంలోని ఉక్కు సంస్థలలో కనీసం ఒకదానిని అయినా అధిగమించవచ్చు.

ప్రభుత్వరంగంలోని హిందూస్థాన్ ఉక్కు సంస్థ విక్రయాలు 205 కోట్ల పేరకు ఉన్నవి. టిస్కో, 123 కోట్లు, ఇంటియన్ జరన్ సంస్థ 79 కోట్లు అమ్మకాలు కలిగి ఉన్నవి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సాంప్రదాయిక అమ్మకాలు 78 కోట్లు. విక్రయాలలో మొదటి పది స్థానాలలో ఉన్న మరి ఆరు సంస్థల విక్రయాలు: హిందూస్థాన్ లీవర్స్ 71 కోట్లు, మైక్సి 68 కోట్లు, టెల్కో 66 కోట్లు, ఇండియన్ టుబాకో 59 కోట్లు, ఢిల్లీ క్లాత్ మిల్స్ 53 కోట్లు, ఎ.సి.సి. 52 కోట్లు కలవు.

'చైనాతో సరిహద్దు సమస్య పరిష్కారం సాధ్యంకాని పని'

పెకింగ్ వైఖరే యిందుకు కారణమని కొస్టారికాలోని భారత రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 :

ఆసియాపై రాజకీయంగా ఆధిపత్యాన్ని సంపాదించాలనే చైనా ఉద్దేశమయినందువల్ల, చైనాతో సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవడం సాధ్యంకాదని కొస్టారికాలోని భారత రాయబారి, వాషింగ్టన్‌లోని భారతదౌత్య వ్యవహర్త డాక్టర్ పి. కె. బెర్జీ చెప్పారు.

శ్రీ బెనర్జీ విన్న వాషింగ్టన్‌లో రేడియో పెరివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ, 1962లో భారత్‌పై చైనా జరిపిన దాడి ప్రధానమైన వ్యాధి లక్షణమని అన్నారు. భారత్‌ను గనుక తాము లొంగదీసుకోగలిగితే మిగిలిన ఆసియాలో తమకు ఎదురే ఉండదని ఆసియా అంతా తమ ఆధిపత్యం క్రిందకు రాగలదని చైనా నాయకులు విశ్వసిస్తున్నారని ఆయన చెప్పారు.

భారత్‌తో చైనా సంబంధాలు గురించి శ్రీ బెనర్జీ ప్రస్తావిస్తూ అవి మూడు దశలలో గడిచాయని, మొదటి దశ సుసంఘటితత్వ సాధన కాలమని, ఇది బాండుంగ్ సమావేశం ఎరకు విస్తరించి ఉన్నది అని ఈ కాలంలో రాజకీయ సుస్థిరత్వాన్ని సాధించుకొనడం, ఆసియాలో తన పేరుప్రతిష్ఠలు సంపాదించుకొనడం చైనా లక్ష్యమనిఆయన అన్నారు.

చైనా ఒక విదేశాలలోని చైనీయుల విదేశీయతకు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికికూడా వారు ప్రయత్నించారని ఆయన అన్నారు. 1954 నుంచి చైనా క్రమేపీ రంగుమార్చి, చివరకు 1962లో భారత మైత్రిని త్రోసిరాజని భారత్‌పై దాడిచేసిందని ఆయన చెప్పారు.

భారత్‌ను అమెరికా [illegible] గొట్టేస్తోందని చైనా గగోలు

టోక్యో, డిసెంబర్ 18 : భారతదేశ ప్రధాన బుజబంధాత అయిన అమెరికా భారత దేశాన్ని నిర్దాక్షిణ్యంగా కొల్లగొట్టేస్తున్నదనీ, బ్రిటన్, రష్యాలుకూడా ఇదేవిధంగా చేస్తున్నాయనీ చైనా వార్తాసంస్థ సిన్హువా విన్న ఆరోపించింది.

అమెరికా సామ్రాజ్యవాదుల నాయకత్వం క్రింద పాత, కొత్త వలసదేశాలు భారత్‌ను క్రమేపీ పాక్షిక వలసరాజ్యంగా మార్చివేస్తున్నాయని వార్తాసంస్థ పేర్కొన్నది.

సహాయం మునుగుక్రింద అమెరికా భారత్‌ల సరఫరాలను విధానాన్ని యుక్తిగా దుష్టమైన రీతిలో అమలుపరుస్తోందని వార్తాసంస్థ తెలిపింది. భారత్‌లోని బ్రిటన్ ఈ గుత్తాధికారాన్ని భగ్నంచేసిన అమెరికాతన సొంత ఆధిపత్యాన్ని నెలకొల్పుకొన్నదని భారతీయ వ్యవసాయరంగంపైన కమ్యూనిస్టుల్లు రవాణా విద్యుచ్ఛక్తి, పెట్రోలియం రసాయనాలు, అణుశక్తి తదితర పారిశ్రామిక విభాగాలపైన అమెరికా అజ్మాయిషీని సంపాదించిందనీ, కాగా జవుళి పరిశ్రమ, టీ, కాఫీ తదితరాలపైన బ్రిటన్, ప్రభుత్వ నిర్వహణలో వున్న భారీపరిశ్రమలపై రష్యా ఆధిపత్యాన్ని పొందాయని వార్తాసంస్థ పేర్కొన్నది. (యు.ఎస్.ఐ)

——:o:——

పిల్బన్. బాన్ వివాదం

లండన్, డిసెంబరు 17 : దక్షిణాఫ్రికాకు ఆయుధాలనమ్మరాదు నిషేధంపై ప్రధానమంత్రి హెరాల్డ్ విల్సన్‌కు, విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్‌కు మధ్య వచ్చిన వివాదంలో జోక్యం చేసుకోవాని లేబర్‌పార్టీ జాతీయ కార్యవర్గం మొన్న నిశ్చయించింది.

వర్ణాంతర వివాహాలు

చవాన్ వ్యతిరేకత

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : దేశంలో కులం, మత తర్వాత సమస్యకు వర్ణాంతర వివాహం పరిష్కారమార్గం అవుతుందా? కాదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ అభిప్రాయం.

దేశీయాంగశాఖ తాలూకు ఎం.పి.ల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో ఈ సమస్యపై ఇటీవల చర్చ జరిగింది.

శ్రీమతి మీనిమూతా, ఈసమస్యపై చర్చను లేవదీస్తూ, తరుచు కులాన్ని పురస్కరించుకొని ఒక ఫిర్యాదును పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు జరపడం, జరుపకపోడం జరుగుతున్నదన్నారు.

శ్రీ ఒ.పి. త్యాగి, వర్ణాంతర వివాహంవల్ల ఈ సమస్య పరిష్కారం కాగలదని అభిప్రాయపడ్డారు. వర్ణాంతర వివాహం చేసుకున్నవారికి ప్రభుత్వోద్యోగాలలో ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, "విచ్ఛిన్నకర ధోరణులపై సాంఘికంగాను, రాజకీయంగాను చర్యలు తీసుకోవలన్నారు. వర్ణాంతర వివాహాలకు సంబంధించినంతవరకు, చట్టరీత్యా వాటిని అమలుచేసే వీలులేదనీ, కొత్త వర్గాన్ని సృష్టించకుండా జాగ్రత్తపడటం అవసరమనీ ఆయన అభిప్రాయపడ్డారు. (యు.ఎస్.ఐ.)

బిటన్‌కు సమితి సంఘం హెచ్చరిక

సమితి కార్యాలయం, డిసెంబరు 17 : ఒక మనిషికి ఒక వోటు అన్న ప్రాతిపదికపై ఫిజీ దీవులలో ఎన్నికలు జరిపి, ఆ పద్ధతికి స్వాతంత్ర్యాన్ని ఇవ్వవలసినదిగా సమితి ధర్మకర్తృత్వ సంఘం నేడు బ్రిటన్‌ను కోరింది.

ఫిజీకి సమితి ప్రతినిధి వర్గం రావడానికి, నిరాకరించినందుకు ఆ సంఘం బ్రిటన్‌ను విమర్శించింది.



క్రీడారంగం:

పరుగు పందెంలో జోరా సింగ్ కొత్త ఆసియా రికార్డు

హేమర్‌త్రోలో ప్రవీణ్‌కుమార్ ప్రతిభ

హైదరాబాదీ, డిసెంబరు 18 : నిన్నటితో ఇక్కడ ముగిసిన జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో నాలుగు జాతీయ రికార్డులు, రెండు 'మీట్' రికార్డులు నెలకొల్పబడ్డాయి.

ఇందులో ఒకటి ఆసియా రికార్డును అధిగమించింది.

సర్వీసెస్ జట్టు మొత్తంమీద చక్కగా ఆడింది. పురుషులకు ఉద్దేశించిన 24 పోటీలలో 14 పోటీలలో ప్రదమస్థానములను సర్వీసెస్ గెలుచుకొన్నది.

సర్వీసెస్‌కు చెందిన జోరాసింగ్ మారథన్ (పరుగు) పందెంలో 2 గంటల 23 నిముషాల 32.8 సెకెన్లకు లక్ష్యానికి చేరుకుని కొత్త భారతీయ, ఆసియా రికార్డులను నెలకొల్పాడు. ఇదివరలో బాలకృష్ణన్ ఆస్కార్ 2 గంటల 25 నిముషాల 32.8 సెకెన్లలో లక్ష్యాన్ని చేరుకుని భారతీయ రికార్డును నెలకొల్పాడు. కొరియాకు చెందిన ఎల్.సి. హూన్ ఇదివరలో స్థాపించిన 2 గంటల 32 నిముషాల 55 సెకెన్లు ఆసియా రికార్డునుకూడా జోరాసింగ్ అధిగమించాడు.

పోలీసుశాఖకు చెందిన ప్రవీణ్‌కుమార్ హేమర్‌ను 60—68 మీటర్ల దూరం విసిరి ఇదివరలో తాను నెలకొల్పిన 60—34 మీటర్ల రికార్డును అధిగమించాడు. మొన్న డిస్కస్ త్రోలోకూడా ప్రవీణ్‌కుమార్ పాత రికార్డును అధిగమించాడు.

సర్వీసెస్‌కు చెందిన కృపాల్‌సింగ్ మొన్న 5000 మీటర్ల పరుగుల పందెంలోను, నిన్న 10 వేల మీటర్ల పరుగు పందెంలోనుకూడా ప్రథమముడుగా వచ్చాడు. అతడు పదివేల మీటర్ల దూరాన్ని 30 నిముషాల 33.2 సెకెన్లలో అధిగమించాడు.

షాట్‌పుట్‌లో జోగేందర్‌సింగ్ (సర్వీసెస్), ఇదివరలో డి. ఇరానీ (మహారాష్ట్ర) సాధించిన 16.92 మీటర్ల రికార్డును అధిగమించాడు. సింగ్ మరో 0—11 మీటర్ల ఎక్కువ దూరం విసిరాడు.

సర్వీసెస్‌కు చెందిన బచన్‌సింగ్ 29 కిలోమీటర్ల నడక పందెంలో ఒక గంట 27 నిముషాల 57.6 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. రష్యాకుచెందిన గోలుబ్‌నిచ్ స్థాపించిన ప్రపంచ రికార్డు ఒక గంట 27 నిముషాల 5 సెకన్ల కాలానికి 52.6 సెకన్లు ఎక్కువగా బచన్‌సింగ్ లక్ష్యసాధన జరిగింది.

పోటీల ఫలితాలు : 200 మీటర్ల పరుగు పందెం : (1) ఎ. ఎ. వి. ప్రసాద్ (పశ్చిమ బెంగాల్), (2) కె.ఎల్. పాటేల్ (మైసూరు), (3) అజిత్‌సింగ్ (సర్వీసెస్).

1500 మీటర్లు : (1) నర్దార్‌సింగ్ సర్వీసెస్, (2) జర్నయిల్‌సింగ్ (రైల్వేస్), (3) రామశంకర్ (సర్వీసెస్).

10000 మీటర్లు : (1) కృపాల్‌సింగ్ (సర్వీసెస్), (2) మొహిందర్‌సింగ్ (సర్వీసెస్), (3) బచూరామ్ (ఆంధ్ర).

400 మీటర్ల హార్డిల్స్ : (1) హర్భాయిల్ (విశ్వవిద్యాలయాలు), (2) జవానీ (విశ్వవిద్యాలయాలు), (3) సి. డి. వరలక్ష్మి (ఆంధ్రప్రదేశ్).

లాల్‌బహదూర్‌శాస్త్రి స్టేడియంలో విన్న సాయంకాలం జరిగిన ఒక ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఈ పోటీలు ముగిసినట్లు ప్రకటించారు.

ఖాజీంహుసేన్ బ్యాడ్మింటన్ పోటీలు

విజయవాడ, డిసెంబర్ 18 : ఖాజీం హుస్సేన్ స్మారక బ్యాడ్మింటన్ పోటీల సందర్భంగా 17వ తేదీన తెనాలి జట్టు భీమవరం జట్టును 2—1 గేములతేడా, చీరాల జట్టు నూజివీడు జట్టును 2—0 గేముల తేడా, ఏలూరు జట్టు కరీంనగర్ జట్టును 2—0 గేములతేడా, విజయవాడ జట్టు సబ్ స్టార్స్ జట్టు తెనాలి జట్టును 2—0 గేములతేడా, కొవ్వూరు జట్టు మహబూబ్‌నగర్‌ను 2—1 గేములతేడా, చీరాల జట్టు హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ జట్టును ఓడించాయి.

అమెచ్యూర్ రెజిలింగ్ పోటీలు

గుంటూరు, డిసెంబరు 18 : ఆంధ్ర రాష్ట్ర అమెచ్యూర్ రెజిలింగ్ సంఘంవారు ఈ నెల 24వ తేదీన గుంటూరులో రెజిలింగ్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో గెలిచినవారినుంచి కొంతమందిని ఎన్నికచేసి దక్షిణమండలం జాతీయ రెజిలింగ్ పోటీలకు పంపిస్తారు.

ఈ పోటీలలో పాల్గొనదలచినవారు ఎంట్రీలను 20 తేదీలోగా శ్రీ కె.వి. ప్రసాదరావు ఆంధ్రరాష్ట్ర అమెచ్యూర్ రెజిలింగ్ అసోసియేషన్ ఎల్.ఎం.పి. స్కూలు గుంటూరుకు పంపాలి.

గుడివాడలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుడివాడ, డిసెంబరు 17—గుడివాడ క్రీడా సంఘం ఆధ్వర్యాన స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలవారు ఈ నెల 28, 29, 30 తేదీలలో ద్వితీయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్త్రీలు, పురుషులు పాల్గొనవచ్చును. ఎంట్రీలను 21—12—67 లోగా శ్రీ పాపారావు, నిర్వాహక కార్యదర్శికి పంపవలెను.

కిరంపూడిలో చెడుగుడు పోటీలు

కాకినాడ, డిసెంబర్ 17 : కిర్లంపూడి యంగ్‌మెన్స్ స్పోర్ట్స్ క్లబ్ వారు ఆంధ్రప్రదేశ్ చెడుగుడు పోటీలను 1968 జనవరి 5వ తేదీనుంచి నిర్వహిస్తారు.

ఎంట్రీలను 1967 డిసెంబర్ 30లోగా ఎం. ఎస్. భుజంగరావుకార్యదర్శి, యంగ్‌మెన్స్ స్పోర్ట్స్ క్లబ్, కిర్లంపూడి, (తూర్పుడు తాలూకా, తూర్పు గోదావరి జిల్లాకు పంపాలి.

నిజామాబాద్ గ్రామోద్యోగులు

ప్రభుత్వ ఆదేశం

నిజామాబాద్, డిసెంబర్ 18: నమ్మినట్టే సిద్ధించిన నిజామాబాద్‌జిల్లాలోని కొన్ని ప్రదేశాలకు చెందిన గ్రామోద్యోగులు తక్షణం నారి అదేపనిలోని రికార్డులు, రిజిస్టర్లు అప్పటికే తాలూకా ఆఫీసులకు అందజేయాలి అని ఆదేశించబడింది.

సమ్మె బెదరింపు ఎదుర్కొటానికి, కొన్ని ఏర్పాట్లు జరిగినవనీ, అదనపు సిబ్బంది నియమించటం జరుగుతోందనీ కలెక్టర్ శ్రీ టి.ఎల్. సంకో తెలిపారు.

బీహార్‌లో పి. ఎస్. పి. మంత్రుల రాజీనామాలు

ముఖ్యమంత్రి హామీదృష్ట్యా ఉపసంహరింపబడే సూచన

పాట్నా, డిసెంబరు 17 : దాల్మియా నగర్ పంచదార కర్మాగారం పనిచేయించడానికి చర్యలు గైకొనబడగలవని, దాల్మియా నగర్ చుట్టుపట్ల ఖండసార చక్కెర ఉత్పత్తికై ఇవ్వబడిన లైసెన్సులు రద్దుచేయబడగల వని బిహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా ఇచ్చిన హామీ దృష్ట్యా తమ పార్టీకి చెందిన నలుగురు మంత్రులు సమర్పించిన రాజినామాలను ఉపసంహరించవలయాలని బిహారు ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం యోచిస్తున్నది.

రాజినామా చేసిన నలుగురు మంత్రులలో ఇద్దరు కాబినెట్ మంత్రులు, ఇద్దరు సహాయమంత్రులు ఉన్నారు.

ముఖ్యమంత్రి స్వయంగా రేపు దాల్మియా నగర్‌కు వెళ్లి అచ్చట నిరాహారదీక్ష కొనసాగిస్తున్న నాయకులకు సత్యచెప్పగలరని తెలుస్తున్నది.

విశాఖపట్నంలో ఖనిజం ఎత్తే విభాగం అభివృద్ధి: కేంద్రం చర్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : విశాఖపట్నం రేవులో ముడి ఇనుము ఎత్తే యంత్రాన్ని అభివృద్ధిపరచి సంవత్సరానికి 60 లక్షల టన్నుల వరకు ఎత్తే యంత్రంగా రూపొందించడానికి కేంద్ర రవాణా నౌకా మంత్రిత్వశాఖ చర్య తీసుకుంటున్నది.

దేశంలోని భారీ రేవులను అభివృద్ధిచేసే బృహత్ప్రణాళికలో భాగంగా [illegible] చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రణాళిక 1970—71 సంవత్సరానికి అమలు జరుగుతుంది.

బొంబాయి రేవు అభివృద్ధికై ఇప్పటికే చేస్తున్న బృహత్ప్రణాళిక 1968 మే నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. 1970 సంవత్సరానికి బొంబాయి రేవులో 8 బెర్త్‌లు ఏర్పాటుచేయాలనికూడా భావిస్తున్నారు.

కంకర్తా రేవు అభివృద్ధి ప్రణాళికలో [illegible] బెర్త్‌లు ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

మద్రాసు రేవుకు కర్ణాటక అవుటర్ హార్బర్‌ను నిర్మించవలసి వచ్చినట్లయితే, [illegible] ముడిఖనిజం గనిపార్శ్వాన్ పెద్ద పెద్ద వోడలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ నిర్మాణాన్ని సంవత్సరం చివరకు పూర్తికావలసి భావిస్తున్నారు.

దేశంలో 60 లక్షల పదిచాట తెగ ప్రజలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17 : దేశంలో 60 లక్షల మందికిపైగా సంచార తెగల ప్రజలు వున్నారు. వీరు జనాభా లెక్కలలోనికి రావడంలేదు, వీరికి పౌర్లమెంటులో ప్రాతినిధ్యం గాని, శాసనసభ్యత్వం గాని మీరా ఇద్దరు [illegible] కొనడం లేదు. [illegible] సంచార తెగల ఉన్నతికి [illegible] పథకాలు [illegible] జరుగుతున్నవి. [illegible] సమావేశంలో పాల్గొన్నారు.

సంచార తెగల సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ యు. ఎస్. దేబర్ వీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశాన్ని కేంద్ర సామాజిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అశోకసేనులా ప్రారంభిస్తూ, వల్లన ప్రణాళికలో సంచార తెగల ప్రత్యేకంగా అభివృద్ధి ప్రణాళికలు పొందుపరచవలసి అన్నారు.

——:o:——

మణిసింగ్

మాస్కో, డిసెంబర్ 17 : తూర్పు పాకిస్తాన్ జైలులో యిప్పుడు శిక్ష పొందుతున్న పాకిస్తాన్ రాజకీయ నాయకుడు శ్రీ మణి సింగును విడుదల చేయాలని సోవియట్ యూనియన్ నేడు కోరింది.

బీహార్ రత్నం అమెరికా [illegible]

టోక్యో, డిసెంబర్ 18 : భారతదేశ ప్రధాన బుజబంధాత అయిన అమెరికా భారత దేశాన్ని నిర్దాక్షిణ్యంగా కొల్లగొట్టేస్తున్నదనీ, బ్రిటన్, రష్యాలుకూడా ఇదేవిధంగా చేస్తున్నాయనీ చైనా వార్తాసంస్థ సిన్హువా విన్న ఆరోపించింది.

అమెరికా సామ్రాజ్యవాదుల నాయకత్వం క్రింద పాత, కొత్త వలసదేశాలు భారత్‌ను క్రమేపీ పాక్షిక వలసరాజ్యంగా మార్చివేస్తున్నాయని వార్తాసంస్థ పేర్కొన్నది.

పురపాలక సంఘముల, నగరపాలక సంఘముల ఎలెక్ట్రికల్ ఇంజినీర్లకు గమనిక

మీరు విద్యుద్దీపములకై ఖర్చు పెట్టాలనుకొన్న డబ్బు ఎక్కువైనా లేక తక్కువైనా దానితో పూర్తి ఫలితములను పొందగలరు

ఎలాగో చూడండి :

మీ ప్రత్యేక అవసరములకు తగిన విద్యుద్దీపముల ఉపకరణములు ఎంచుకొనుటకు వీలుగా, రకరకాల ఉపకరణములను వివిధ ధరలలో ఒక్క ఫిలిప్స్ మాత్రమే అందచేయగలరు

మీ సంస్థయొక్క ప్రత్యేకమైన అవసరములకు తగినట్లు పథకము వేసి, విద్యుద్దీపముల ఉపకరణములను అమర్చుకొంటే, మీరు డబ్బును ఆదాచేసుకోగలరు. ఇలా ఆదాచేసుకొనుటలో మరియు మీరు ఖర్చు చేయాలనుకొన్న డబ్బుతో ఎక్కువ ఫలితములను పొందుటకు మీకు ఫిలిప్స్ వారు సహాయపడతారు. ఎందుకంటె, ఏ అవసరములకైనా, తగిన ఉపకరణములు, వాటిని కాస్తురీత్యా పథకమువేసి అమర్చే పారిభాషిక పరిజ్ఞానము ఫిలిప్స్ వారికి కలదు.

అంతేకాదు. మీ శక్త్యానుసారము కొనుక్కోగలిగేలా యీ ఉపకరణములు వివిధ ధరలలో లభించేవి ఉన్నాయి. ఇవి కఠినమైన ప్రమాణములకు సరిపోయేలా మన దేశపు శీతోష్ణస్థితికి తగినట్లు ఉండేలా తయారుచేయబడినవి.

ఫిలిప్స్ ఉపకరణములలో కలిగే ప్రత్యేక లాభములు :

వాడుకలో పొదుపు: అమర్చుట సులభము. మరామత్తు ఖర్చులు, విడిభాగములు మార్చి పెట్టు ఖర్చులు తగుతాయి. అంతేకాకుండా, వెలుగును సరిగా ప్రసారము చేయగలుగుట వలన దీపపు స్తంభాలను దూరదూరముగా పెట్టవచ్చును. కనుక తక్కువ స్తంభములు, ఫిట్టింగులు సరిపోతాయి.

రక్షణ కలిగించే వెలుగు: రోడ్లమీద వెలుగు సమానముగా పడుతుంది. కనుక చీకటి చోట్లు ఉండవు. వెలుతురులో కళ్లు చెదరవు.

ఎక్కువ వెలుగు మరియు చాల కాలము మన్నిక: ప్రతి భాగము కఠినమైన పరీక్షలకు తట్టుకోగలిగేలా నిర్మింపబడి, పరీక్షింపబడినది.